
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 03, జూన్ 2025 16 పేజీలు



# అభివృద్ధి, సంక్షేమానికి దిక్సూచి..
# తెలంగాణ

- అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న రాష్ట్రం
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ముందుకు
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- అమరవీరులకు నివాళులర్పించిన మంత్రి
- యువత ప్రజా ప్రభుత్వ నిర్మాతలు
- మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ
- అమరవీరుల కుటుంబ సభ్యులకు ఘన సత్కారం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత


## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధికి దిక్సూచిలా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారము జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా అమరవీరులకు నివాళులర్పించారు. ఆ తర్వాత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ తల్లికి, జాతీయ



2 లో..



## నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి.. కలిసి పనిచేద్దాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్ 2

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న

9వ పేజీలో..

# కేంద్రం చేతిలోకి.. ఉపాధి స్టీరింగ్

- గణనీయంగా తగ్గిపోతున్న ఉపాధి పని దినాలు
- ఉసురుమంటున్న పల్లె ప్రజానీకం
- కొత్తగా తెరపైకి యుక్తధార యాప్

గుండాల, ప్రభాతవార్త

చేతినిండా పని కల్పించి గ్రామీణ ప్రాంతాలనుంచివలసలునివారిస్తున్న ఉపాధి హామీ పథకం స్టీరింగ్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లేఅవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం తూట్లుపొడుస్తోందా.. ఇప్పటి వరకూ రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్రంచేతికి వెళ్లనుందా.. ఇకపై పనుల కల్పన, అంచనా ప్రక్రియను కేంద్ర మేపర్యవేక్షించనుందా..

ఇందులోభాగంగానే నూతన మొబైల్ యాప్ తీసుకొచ్చిందా.. రాష్ట్ర ప్రభుత్వం పాత్ర నామమాత్రంగా మానుందా.. అంటే అవుననే సమాధానం వస్తోంది. వలసల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలుజరిగాయి. అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పచ్చ జెండ ఊపింది.



2వ పేజీలో..

భువనగిరి, జూన్ 2 ప్రభాతవార్త : సకల జన హితమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రజల జీవన ప్రమానాలు మరింత మెరుగు పర్చడమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రబుత్వం పకడ్బందీగా అమలు చేస్తోంది. కుల వృత్తులతో పాటు ప్రధాన వ్యవసాయ రంగాన్ని లాభాల బాటపట్టించేందుకు ప్రణాళికతో సాగుతున్నామని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ర్ట్రాష ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సుఖేందర్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి ఆకాంష్ యాదవ్‌తో కలిసి పోలీసు వందనం స్వీకరించారు.



2వ పేజీలో..

# ప్రభుత్వ పాఠశాలలకు.. కొత్త రూపు

- పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

తెలంగాణ తల్లి, మహనీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనతంరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి జిల్లా ప్రగతి నివేధికను ప్రసంగించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, అనధికారులకు,

## అభివృద్ధి, సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ

**(మొదటి పేజీ తరువాయి..)**

నాయకులకు పుష్పాంజలి ఘటించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 11 సంవత్సరాలు నిండినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ సమావేశంలో వెల్లడించినట్లు తెలిపారు. తెలంగాణ రైసింగ్ విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయని పేదల సంక్షేమం సమగ్ర పాలసీల రూపకల్పన ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వము ఇప్పటికే చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. 8 నెలల కాలంలో 25 లక్షల 34 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. 20,617 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 వేల రూపాయలు పరిహారము అందించామన్నారు. సన్న బియ్యం పథకము పేదల ఆకలి తీర్చేందుకు ఉపయోగపడిందన్నారు. ఈ పథకానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రము తెలంగాణ అన్నారు. పారదర్శకంగా కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. మొదటి ఏడాదిలోనే 60000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్టంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు 25 ఎకరాల విస్తీర్ణంలో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3500 గృహాల నిర్మాణం లక్ష్యంగా ఎంచుకొని నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6,408 సభ్యులకు 181 కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళలే స్టిచ్చింగ్ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనిధి పథకం కింద 202425 ఆర్థిక సంవత్సరానికి 77 కోట్లు రుణం అందించే లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటివరకు 64 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకము మహిళలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది అన్నారు. జిల్లాలో గృహజ్యోతి పథకం కింద ఇప్పటి వరకు 1,80,607 మంది లబ్ధిదారులకు 78 కోట్ల 32 లక్షలు సబ్సిడీతో ఉచిత విద్యుత్తు పంపిణీ చేసినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో గరిడేపల్లి చిలుకూరు తిరుమలగిరి మండలాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ మంజూరు చేసినట్లు 14 కోట్ల 35 లక్షల వ్యయంతో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రైతు బీమా, రైతు భరోసా పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. జరగబోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పనులు చేపట్టేందుకు 2447 పనులకు గా ను 497 కోట్ల 31 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వెనకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలిపారు. గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాలు ఏర్పాటు విద్యార్థులకు అందిస్తున్న సేవలను తెలిపారు. జిల్లాలో సామాజిక భద్రత పథకం కింద 1,50,585 మంది పెన్షనర్లకు 40 కోట్ల 80 లక్షల పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణము కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు గాను నాలుగు కోట్ల 9 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా జిల్లాలో 571 పాఠశాలలను ఎంపిక చేసి 20 కోట్ల 40 లక్షల విలువతో పనులు ప్రారంభించి పూర్తి చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నట్లు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. సూర్యాపేట జిల్లాలో 5,85,464 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. నిర్దేశించిన ఎకరాలకు నీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో ఈ వానాకాలంలో 10 21 క్వింటాల జీలుగా విత్తనాలు 50!! సబ్సిడీతో మిగిలిన అన్ని రకాల విత్తనాలు 20వేల 320 క్వింటాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎరువులు యూరియా కాంప్లెక్స్ ఎరువులు 33398 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారత్ చట్టాన్ని నేటి నుంచి జిల్లాలోని అన్ని మండలాలలో అమలు చేసే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 268 రెవెన్యూ గ్రామాలలో ఈ సదస్సులు జరుగుతాయి అన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అంజయ్య, భరత్, అనిత, వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను సన్మానించారు. మెప్మా ఆధ్వర్యంలో 169 స్వయం సహాయక సంఘాలకు 23.73 కోట్లు, డి ఆర్ డి ఏ ద్వారా 54 కోట్ల రూపాయల చెక్కులను మంత్రి ఉత్తం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలో అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు. ఆ తర్వాత స్టాల్స్ ను సందర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులను మంత్రి ప్రోత్సహించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదిమంది గౌడ సంఘం సభ్యులకు కాటమయ్య రక్షణ కిడ్స్ మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్, డి ఆర్ డి ఏ పిడి అప్పారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, కల్చరల్ టీం శంకర్, అశోక్, రమేష్ కుమార్, సిపిఓ శంకర్ , పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం చేతిలోకి ఉపాధి స్టీరింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు చేతినిండా అందుబాటులో ఉపాధి కల్పిస్తూ వలసల నివారిస్తున్న జాతీయ ఉపాధి పథకంలో ఉన్న పనిదీనాల సంఖ్యను గణనీయంగా తగ్గించడంతో కూలీల నుంచిఆందోళనలు వ్యక్తంఅవుతున్నాయి. 2005లో రూపకల్పన జరిగినా ఈ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా కూలీలకుఉపాధికల్పిస్తున్నారు .ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణలో ఈ పథకం కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఖియుక్తధారఖిపేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకొచ్చింది. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను తన అజమాయిషీలో నిర్వహించేందుకు కేంద్రం సర్వంసిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఏ రాష్టంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయో, ఏ ప్రాంతంలో ఏ పని ఎప్పుడు పెట్టాలి,అంచనాలు ఎలా వేయాలి,బిల్లులు చెల్లింపులుఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి .ఆర్థిక సంవత్సరంమొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్ కు ఒకేసారి ఆమోదంతెలుపుతుంది. కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తిస్తుంది. పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుంది. యుక్తధారమొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైంది. తొలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒకగ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఫలితాలు ఆశాజనకంగా ఉంటే రెండో దశలో జిల్లాలోని అన్నిగ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తారు. గుండాల మండలంలో గుండాల మండల కేంద్రాన్ని యుక్త ధార యాఫ్ కింద ఎంపిక చేశారు. అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో పైలెట్ గ్రామంగా ఒక గ్రామాన్ని ఉపాధి పథకాన్ని పర్యవేక్ష అధికారులు ఈ యూప్ కింద గుర్తించారు.ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం నిధులుద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుంటుందా,ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరిపర్యవేక్షణలో విధులు నిర్వర్తించాలి.రాష్ట ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం చెబుతోంది. అవినీతి నిర్మూలించాలంటేకఠిన నిబంధనలు తీసుకురావాలే తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడమేంటనే వాదన కూడా వినిపిస్తోంది. దీని వలన పనుల కల్పన తగ్గే అవకాశంఉంటుందని అంటున్నారు. ఈ యాప్ వలన ఉపాధిహామీ పథకంపై రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోతాయన్న విమర్శలు లేకపోలేదు.ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామపంచాయతీలుసామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులుబాటు కల్పించారు.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అంటారు. దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి. ఇదిలా ఉండగా ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో కూలీల పని దినాలు గణనీయంగా తగ్గిపోయాయి . కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2021 22 సంవత్సరంలో 35 .50 లక్షలు,20 22 23 సంవత్సరంలో 28. 06 లక్షలు ,2023 24 సంవత్సరంలో 25.44 లక్షలు, 2024 25 సంవత్సరంలో 27.49 లక్షల పని దినాలు కల్పిస్తే 2025 26 సంవత్సరంలో కేవలం 17.07లక్షల పని దినాలు మాత్రమే మంజూరు చేసింది. అలాగే నల్గొండ జిల్లాలో 202122 సంవత్సరంలో 97.98 లక్షలు, 2021 22 సంవత్సరంలో 95.37లక్షలు,2022 23సంవత్సరంలో 54.85 లక్షలు,ల్ 2023 24 సంవత్సరంలో 68.53 లక్షల పని దినాలు కేటాయిస్తే 2025 26 సంవత్సరంలో కేవలం 38.10 లక్షల పని దినాలు మాత్రమే కేటాయిం చారు. అదే సూర్యాపేట జిల్లాలో 2020 21 సంవత్స రంలో 76.35 లక్షలు, 2021 22 సంవత్సరంలో 74.83 లక్షలు ,2022 23 సంవత్సరంలో 63 .02 లక్షలు, 2023 24సంవత్సరంలో 55.10లక్షలు,202425సంవత్సరంలో 57.41 లక్షలు ,అదే 2025 26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 32.92 లక్షల పని దినాలు మాత్రమే లేబర్ కేటాయించారు. దీంతో గణనీయంగా ఉపాధి హామీ పథకం కూలీల పని దినాలు తగ్గిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విధానాపరమైన నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు

**(మొదటి పేజీ తరువాయి..)**

పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం, ఆరు దశాబ్ధాల పోరాటం, అమరవీరుల త్యాగల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్టంగా తెలంగాణ ఏర్పడిందన్నారు.

**ఆడబిడ్డలకు అండదండలు..**

ఆడ బిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..**

రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మానం లక్ష్యం. మహిళల పేరు మీదనే ఇండ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతగా ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున 17 గ్రామాల నుంచి 762 మంది లబ్దిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు.

**రైతులకు రుణ విముక్తి..**

చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనమిది నెలల కాలంలో 25,35,964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు. రూ.20,617 కోట్లను రుణమాఫీ చేశామని, రైతుకు పెట్టుబడి సాయం పెంచి రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సమాయం అందిస్తామన్నారు.

**రైతు భరోసా..**

రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతు భరోసా పథకం కింద జిల్లాలో లక్షా 88 వేల 526 మంది రైతులకు రూ.174 కోట్ల 11 లక్షలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

**నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి**

**గందమల్ల జలాశయం..**

గత ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆలేరు నియోజకవర్గ ప్రజల కోరిక అయిన గంధమల్ల ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం 9.86 టిఎంసిల సామర్థ్యంతో పరిపాలన అనుమతులు ఇచ్చిందని, ఇంతటి సామర్థ్యంతో చాలా గ్రామాలు ముంపునకు గురి అయ్యేవని, అయితే ఈ ప్రభుత్వం 1,410 టిఎంసిల సామర్థ్యంతో ఒక్క గ్రామం కూడా ముంపునకు గురి కుఆకుండా రూ.571 కోట్లతో గంధమల్ల జలాశయానికి పరిపాలన అనుమతులు ఇచ్చిందన్నారు.

**నృసింహ సాగర్ రిజర్వాయర్(బస్వాపూర్ రిజర్వాయర్)...**

నృసింమా సాగర్ 11.39 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం ఇప్పటి వరకు రూ.1వెయ్యి 571 కోట్ల వ్యయంతో 84 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు.

**బునాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలు..**

బునాదిగాని కాలువ గతంలో మిగిలిపోయిన పనులకు తిరిగి పనులు ప్రారంభించుటకు గాను డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం కోసం రూ.195 కోట్లతో ఈ ఏడాది జనవరి 27న ఒప్పందం జరిగిందని, ఈ కాలువ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాలు నూతన ఆయకట్టు అభివృద్ధిలోకి వస్తుందని, చెరువుల కింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ధర్మారెడ్డి కాలు గతంలో మిగిలిపోయిన పనులకు తిరిగి పనులు ప్రారంభించుటకు గాను రూ.84 కోట్లతో ఈ ఏడాది మార్చి 29న ఒప్పంద జరిగిందన్నారు. కాలువ యొక్క పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నతన ఆయకట్టు అభివృద్దిలోకి వస్తుందని, 5 వేల 126 ఎకరాల ఆయట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు.

**విద్యాశాఖ..**

మార్చి 2025లో జరిగిన పదో తరగతి వార్షికలకు 8622 మంది విద్యార్థులు హాజరు కాగా 8432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఉత్తీర్ణతా శాతం 97.8 కాగా 159 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 7వ స్థానంలో జిల్లాను ఉన్నతమైన స్థానంలోకి తీసుకువచ్చారన్నారు. మార్చి 2025లో జరిగిన వార్షక పరీఓల్లో 11738 మంది విఠ్యార్థులకు 7390 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు.

**వైద్య, ఆరోగ్యశాఖ..**

జిల్లాలో 2024-25 సం.రంలో మాతా శిశు ఆరోగ్య కిట్ పథకం ద్వారి ఇప్పటి వరకు 13067 మంది గర్బణీ స్త్రాలను నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో 7216 మంది గర్భణీ స్త్రీలకు ప్రబుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, బస్తి దావఖానాల ద్వారా 7,23,581 మంది బయట రోగులకు చికిత్స చేయడం జరిగిందన్నారు.

**చేనేత, జౌళీశాఖ..**

జిల్లాలో 6771 చేనేత మగ్గాలు, 2240 మర మగ్గాలకు జియో ట్యాగింగ్ చేయడం జరింగిందన్నారు. నేతన్నకు భీమా పథకంలో అర్హులైన 10686 మంది చేనేత కార్మికులను చేర్చడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో మరణించిన 79 మంది నేత కార్మికుల కుటుంబాలకు రూ.3.95 కోట్లను నామినీలకు అందించడం జరిగిందన్నారు.

**పంచాతయిరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆద్వర్యంలో..**

2024-25 సం.రంలో సిఆర్ఆర్ నిధులతో 20 రోడ్ల నిర్మాణ పనులు మంజూరి చేయడం జరిగిందన్నారు. పనులు టెండర్ దశలో ఉన్నాయని, ఉపాధి మామీ పథకం ద్వారా 18 అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు రూ.1.44 కోట్ల నిధులు పెట్టడం జరిగిందన్నారు.

**పోలీసు శాఖ..**

రాచకొండ పోలీసులు నేరాల నియంత్రణలో మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకు జిల్లాలో అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ముక్యమైన కూడళ్లలో 16676 సిసి కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# నేరాల, దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త*

జిల్లాలో నేరాల, దొంగతనాల నివారణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని జిల్లా ఎస్పీ కె.నర్సింహ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఉన్న ఏటిఎంలో జరిగిన చోరీ ప్రాంతాన్ని ఆయన సిఐ జి.చరమందరాజుతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో నేరాల నివారణ, దొంగతనాలను అరికట్టడం పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఏటిఎంలో జరిగిన దొంగతనం విషయంలో మాట్లాడుతూ ఏటిఎం కొల్లగొట్టిన వ్యక్తులు హర్యానా గ్యాంగ్‌పనిగా భావిస్తున్నా

మని, తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ, వాడపల్లి, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో గతంలో జరిగిన దొంగతనాల తరహాగా ఇక్కడ ఏటిఎం కొల్లగొట్టడం జరిగిం దని అన్నారు. నిందితులు నలుగురు ఈ చోరీ ఘటనలో పాల్గొన్నారని, 10 నుంచి 20 నిమిషాల మధ్యలో ఏటిఎంను గ్యాస్ కట్టర్ల ద్వారా కట్ చేసి డబ్బు దోచు కొని పరారైనట్లు ప్రాథమికంగా సమాచారం తమ వద్ద ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సిసి కెమెరాల సహకారంతో నేరస్తులను



పట్టుకునేందుకు ప్రత్యేకంగా పో లీస్ బృందం రంగంలోకి దిగి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఏటిఎం దొంగతనం విషయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులకు గతంలో సిసి కెమెరాలు ఏ ర్పాటు చేసుకోవాలని, అలాగే సెక్యూరిటీ గార్డులను ప్రతి ఏటిఎం వద్ద ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఎక్కువ ఆర్థిక లావాదేవీలు ఉం డే బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు నిర్వాహకులు దొంగతనాలు జరగకుండా రక్షణ ఏర్పాట్లయిన సిసి కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది నిర్వహణ తప్పనిసరిగా చే సుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏటిఎం, ఇతర వ్యాపార సంస్థల కార్యాలయాలకు, వాణిజ్య సంస్థలు, గృహాలకు అలారం సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని నేరాల నివారణకు



పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. హుజూర్‌నగర్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే కూడళ్ల వద్ద ప్రత్యేకంగా సిసి కెమెరాలను కొన్నిచోట్ల ఏర్పా టు చేశామని, మరికొన్న చోట్ల వాటిని ఏర్పాటు చేయాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సైబర్ నేరాల విషయంలో కొంత మంది ఎక్కు వ సొము ్మ వస్తుందని ఆశపడటంతోపాటు తమ బ్యాంక్ ఖాతాల సమాచారం, ఓటిపిలు అపరిచితులకు తెలియజేయడం వల్లనే డబ్బు కోల్పోతున్నారని అన్నారు. జిల్లాలో పోలీస్ కళాబృందం ద్వారా ఇప్పటికే సైబర్ నేరాల నివారణ, దొంగతనాలను అరికట్టే విషయంలో కళాశాలల్లో, ప్రధాన కూడళ్లలో ప్రజా చైతన్య నాటకాల ద్వారా వివరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిఐ జి.చరమంద రాజు, ఏఎస్ఐలు బలరాంరెడ్డి, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాట ఫలితమే రాష్ట్ర సాధన

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త*

మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మలిదశ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కెఎల్ఎన్.రెడ్డిలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అమరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా పూలమాలలతో ని వాళులర్పించి అనంతరం టీచర్స్‌కాలనీలోగల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను ఎన్నో ఉద్య మాలతో సాకారం చేసిన వ్యక్తి కెసిఆర్ అని కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల పేరుతో తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి ఆంధ్రప్రదేశ్‌ను ఏరా ్పటుచేసి ఈ ప్రాంతంలో నీళ ్లు, నిధులు, నియామకాలు కొల్లగొట్టారని ఆరోపించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమం 1969లో 369 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసు కోగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1500 మంది అమరులయ్యారని దీనికి కారణం అప ్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు వంటి పథకాలే కాకుండా 10 జిల్లాలకు 33 జిల్లాలుగా పాల న వికేంద్రీకరణ చేసి ఎంతో మందికి ఉద్యోగాలిచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ ్బందు లు పడుతున్నారని అసంఘటితరంగ కార్మికులు అత్యహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని



అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు అబ్దుల్‌నబీ, రాంశెట్టి రాము, గల్లా సైదులు, అద్దంకి సైదేశ్వరరావు, పల్లె నాగిరెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, రెక్కల శంభిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, షేక్ అలీ, గువ్వల వీరన్న, భూక్య చంద్రమౌళి, కట్ట సతీష్, సాతునూరి వెంకటేశ్వర్లు, మల్లేపల్లి నర్సింహారావు, వరుశురాం, పాశేవల్లి నర్సింహారావు, నక్క వెంకన్న, హుస్సేన్‌మియా, శ్రీనివాసాచారి, కోలపూడి చంటి, చం ద్రగిరి రాము, ముజీబ్, నజీమాబేగం, అలవాల నరేష్, ఇట్టిమళ్ల మధు, పంగ నర్సింహారావు, జక్కుల వెంకటేష్, సైదా, గురవారెడ్డి, దొం తగాని భాస్కర్, నాగశేఖర్‌రాజు, తమ్మిశెట్టి జయరాం

## పెద్దాపురం ఐకెపి సెంటర్‌కు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు



*నాంపల్లి,2జూన్.ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నాంపల్లి మండలం పెద్దాపురం ఐకెపి సెంటర్‌కు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందజేశారు.అవార్డును గాలెంక ఇందిర,సిసి సత్యనారాయణలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ,సినీఫోటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రం,షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ పిడి శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాలెంక ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి సహాయ సహకారాలు అందించిన రైతులు,లారీ ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం,రైస్ మిల్లర్స్‌యాజమాన్యానికి ఆమె అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధం

*ఆత్మకూరు(ఎం), జూన్ 2 ప్రభాతవార్త:*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన సోమవారం ఆత్మకూరు(ఎం) మండలంలోని సింగారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మందుల వెంకటయ్య నివాసం ఉండే గుడిసెలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయినిప్పు అంటుకుంది. గమనించిన స్థానికులు పనికి వెళ్లిన వెంకటయ్యకు సమాచారం అందించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. గుడిసెలో నిత్యవసర సరుకులతో పాటు వస్తువులన్నీ పూర్తిగా దగ్ధం అయ్యాయి. రెండు ద్విచక్ర వాహనాలు సైతం మంటల్లో పూర్తిగా కాలిపో యాయని గ్రామస్తులు తెలిపారు. పని నుండి వచ్చిన వెంకటయ్య తన కుటుంభం కట్టు బట్టలతో మిగిలి రోదిస్తూ నిల్చుండి పోయారు. తాను కూలి పని చేసుకుని దాచుకున్న రూ.38000 వేల నగదుతో పాటు రూ.60000 వేల హోండా షైన్ బైక్, 03 క్వింటాళ్ల బియ్యం, బట్టలు, సర్టిఫికెట్లతో సహా ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.గ్యాస్ సిలిండర్ లీకై వాసన రావడంతో కొద్దిసేపటికే మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. మంటలు అకస్మాత్తుగా వ్యాపించడంతో స్థానికులు ఒక్కసారిగా భయబ్రాం తులకు గురయ్యారని తెలిపారు. బాధితుడికి నీడ కరువైందని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, మందుల కృష్ణ మాదిగ, విజయ్ మాదిగ, మహిపాల్ మాదిగలు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి మానవత దృక్పథంతో బాధితుడికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు .




## జేఈఈ అడ్వాన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించిన గిరిజన బిడ్డ




*తుర్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండాకు చెందిన గుగులోతు అరుణ్ నాయక్ జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా స్టేట్ కేటగిరి లో 364 ర్యాంకు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల మండలంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చెలరేగిన మంటలు తప్పిన పెను ప్రమాదం

*గరిడేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో లోపల వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ నుంచి స్టవ్ కు ఉన్న పైపు ఊడిపోవడంతో ఒకసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో కస్టమర్లు ఎవరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. లోపల గ్యాస్ సిలిండర్ ఉండడంతో కొద్దిసేపు ఏం జరుగుతుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే స్థానిక ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని ధైర్యంతో లోపలికి వెళ్లి సిలిండర్ ను ఆఫ్ చేశారు. దీంతో మంటలు వ్యాప్తి తగ్గింది. వెంటనే నీళ్లతో పోలీసిబ్బంది మంటలు అర్పివేశారు. అంతకుముందు ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల మొత్తం దట్టమైన పొగ కమ్ముకోవడంతో కొద్దిసేపు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలు జనం వ్యక్తం చేశారు. లోపల గ్యాస్ సిలిండర్లు ఉండడంతో మంటలాపేందుకు ఎవరు సాహసించలేకపోయారు. ఎస్ఐ సురేష్ రెడ్డి తమ పోలీస్ సిబ్బందితో ధైర్యంతో ముందుకెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చెలరేగిన మంటలతో లోపల ఉన్న కుర్చీలు, టేబుళ్లు, 13వేల రూపాయల నగదు, వంట మాస్టర్ రాజుకు సంబంధించిన ఇంటి పట్టా కాగితాలు ఇతర గుర్తింపు కార్డులు అన్ని పూర్తిగా తగలబడిపోయాయి. దీంతోపాటు హోటల్లో ఉన్న కరెంటు బోర్డులు వైర్లు ముద్దగా మారాయి. పోలీసులు ధైర్యం చేసి మటన్ అర్పిన తీరును అక్కడ ఉన్న జనం అభినందించారు. మొత్తంగా పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## నేటి నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 02, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ మండలంలో ఈనెల 3 నుంచి 11వ తేదీ వరకు భూ భార తి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు తహసిల్దార్ ఎం నాగార్జున రెడ్డి సోమవారం తెలిపారు. ఈనెల 3 న మండలంలోని వేపల సింగారంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఈనెల 4న మున్సిపాలిటీ పరిధిలోని మగ్దుం నగర్, అనుముల గూడెం, గోవిందపు రం ల సదస్సు టౌన్ హాల్లో నిర్వహిస్తామన్నారు. అలాగే ఈనెల 5న లక్కవరం గ్రామం గ్రామపంచా యతీ కార్యాల యంలో, 6వ తేదీన అమర వరం గ్రామం గ్రామపంచాయతీ కార్యాల యంలో, 9వ తేదీన మర్రి గూడెం, గోపాలపురం గ్రామాల భూభారతి సదస్సు బూరుగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఈనెల 10 న మాచవరం భూభారతి సదస్సు ఎం పీ పీఎస్ మాచవరంలో, 11న లింగగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో లింగగిరి శ్రీనివాస పురం, సీతారాంపురం గ్రామాల భూ భారతి రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ భూ సమ స్యలను ఈ సదస్సులో పాల్గొని పరిష్కరించుకోవాలని ఆయన కోరారు

## తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ కు దక్కుతుంది



*నడిగూడెం, జూన్ 2, ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన నడిగూడెంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తెచ్చిన ఘనత ఒక్క కెసిఆర్ కు దక్కుతుందని తెలంగాణ చరిత్రలో కేసీఆర్ చేసిన కృషి ఎన్నడు మరువలేనిదని కొనియాడారు . ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులుఅనంతుల ఆంజనేయులు గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉద్యమ నాయకులు అనంతుల మహేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శీను మాజీ సర్పంచ్ దున్న సుధాకర్ విద్యార్థి నాయకులు పందిటి క్రాంతి కుమార్ మేకల వీరబాబు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శికాసాని సతీష్ వల్లపురం గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్ ఎస్కే రఫీ నాయకులు మోలానా షేక్ గౌస్ పుట్ట సీతయ్య బుడేసాహెబ్ నక్క సైదులు పల్లపు గురుస్వామి శ్రీరాముల శేషు కాసాని గోపాలకృష్ణ బోల్లేపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

*మునగాల జూన్ 2 ప్రభాతవార్త*



జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు. నాగార్జున రెడ్డి కోరారు. సోమవారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, కొప్పుల రజిత, మిట్టగనుపుల ముత్యాలు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, జూలకంటి విజయలక్ష్మి ్మ, మేకన బోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగం మరువలేనిది




*అనంతగిరి జూన్ 02 ప్రభాత వార్త :*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంతో పాటు బొజ్జగూడెం తండా గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు జండాను ఎగరవేసి మాట్లాడారు కోటానుకోట్ల గొంతుకలు ఒక్కటి చేసి, స్వరాష్ట్రం కోసం పిడికిలి బిగించి ఒక్కతాటిపై మహా యజ్ఞాన్ని నడిపించిన మహా నాయకుడు, అపర భగీరథుడు కేసిఆర్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట్లు తన వంతు పాత్ర పోషించాడన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగం మరువలేనివనీ, తొలి దశ, మలిదశ ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని వారి స్ఫూర్తిదాయకమే భవిష్యత్ తరాలకు నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, రామినేని పూర్ణచందర్ రావు, బెల్లంకొండ ఏడుకొండలు, లక్ష్మలా వేంకటప్పయ్య, మోజెస్, మారేపల్లి చార్లెస్, దాస్, కంటు శ్రీకాంత్, భూక్యా కోటేశ్వరరావు, గుగులోతు సైదులు, దారావతు వెంకన్న, గుగులోతు తులసిరామ్, బానోతు నరేందర్, దారావతు భీల్యా, గుగులోతు కిరణ్, ఈశ్వర్, రాములు, బాబు, గరిడేపల్లి రామారావు, దొంగరి నాగేశ్వర్ రావు, కంటు శ్రీను, వాడిగ శ్రీరామ్, ఎబి శివ, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





*కోదాడ, జూన్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ పట్నంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పాఠశాలలో వివిధ రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ గావించి ఘనంగా నిర్వహించుకున్నారూ. స్థానిక ఆర్డిఓ ఆఫీసులో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీ, కార్యాలయాల్లో ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ర్యాలీలు నిర్వహించారు..

## జేఈఈ అడ్వాన్స్ లో ర్యాంక్ సాధించిన ప్రణీత్ రెడ్డి

*నడిగూడెం, జూన్ 2, ప్రభాతవార్త:*



నడిగూడెం మండలం, కరివిరాల గ్రామానికి చెందిన ఆరె. ప్రణీత్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియాస్థాయి లో 110 ర్యాంకు సాధించాడు. ప్రణీత్ రెడ్డి ఇంటర్మీడియట్లో 984 మార్కులు సాధించారు. జేఈఈ మెయిన్స్లో ఆల్ ఇండియాలో 462వ, ఎప్ సెట్ లో రాష్ట్ర స్థాయి లో 41వ ర్యాంకు సాధించాడు. ప్రణీత్ ప్రాథమిక విద్య కోదాడ, ఇంటర్మీడియట్ విజయవాడలో పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావాలన్నదే తన లక్ష ్యమని ప్రణీత్ రెడ్డి తెలిపారు. ప్రణీత్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి అనంతగిరి మండలం పాలారం ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. తల్లి వేంకట రమణ గృహిణి. కాగా ప్రణీత్ రెడ్డి అక్క ప్రజ్ఞ శ్రీ బిలాయ్ ఐఐటీ లో బిటెక్ కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతుంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో కరివిరాల గ్రామానికి పేరు తెచ్చిన ప్రణీత్ రెడ్డి ని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం ప్రకటించారు.




## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



*నడిగూడెం, జూన్ 2, ప్రభాతవార్త:*
మండలం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగరవేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలిపారు. ప్రతి ఒక్కరూ పథకాలను వినియోగించుకోవాలన్నారు. తాసిల్దార్ సరిత, వైద్యాధికారి విద్యాసాగర్, ఎస్సై అజయ్ కుమార్, ఎంపీడీవో హరిసింగ్, మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ సైదయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్, గురుకుల పాఠశాల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కరుణ, సింగిల్ విండో చైర్మన్ రామారావు, గ్రంథాలయ అధికారి సర్వయ్య, పశువైద్యాధికారి అఖిల, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఏపిఎం రామలక్ష్మి ్మ, తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీలలోపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మునగాల జూన్ 2 ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక



తహసిల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రామకృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, శాఖ గ్రంథాలయం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంపీడీవో కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి శిరీష, పిఎసిఎస్ కార్యాలయం లో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ కార్యాలయం లో ఏవో రాజు, మునగాల గ్రామపంచాయతీ లో ప్రత్యేక అధికారి రామకృష్ణారెడ్డి, సీఐ కార్యాలయం లో సిఐ రామకృష్ణారెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్యశాల లో డాక్టర్ రవీందర్, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ , ఎంఈఓ కార్యాలయం లో ఎంఈఓ వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరణ చేసితెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల. జానకి రెడ్డి, గంధం సైదులు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల. ప్రభాకర్, సిహెచ్ సీతారాం, మాజీ సర్పంచ్ సిహెచ్ ఉపేందర్, దేవరం .వెంకటరెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*అడ్డగూడూరు, జూన్ 02 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మండల అధ్యక్షులు సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకట్ రెడ్డి, పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, బిజెపి మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఎగరవేశారు.



ఈ కార్యక్రమంలో డిటీ నరసింహారావు, ఎంపీవో ప్రేమలత, ఆయా పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు వట్నాల దివ్య ప్రియా, గర్దాసు శరణ్య లు ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఏర్పాటుచేసిన సైకిళ్లను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం విద్యార్థినిలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సైకిళ్లను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను విద్యార్థినులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి పాల్గొన్నారు



## గీత వృత్తిలోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం

*ఆత్మకూరు(ఎం), జూన్ 2 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో పేదింటి గీత వృత్తిలోని మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ఎన్నారై డాక్టర్ అతికం గిరి సోమవారం ప్రారంభించారు. భువనగిరి పట్టణ నివాసి అమరజీవి డాక్టర్ అతికం పాండరీ దంపతుల స్మారకార్థం వారి కుమారుడు అతికం గిరి ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కల్లుగీత కార్మిక సంఘం చొరవతో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో పనిచేస్తున్న గీత కార్మికుల కుటుంబాలు దినదిన గండంగా బతుకును వెల్ల దీయడం జరుగుతుందని, జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీతన్నల బతుకుల్లో మార్పులు లేనందున వారి కుటుంబ సభ్యులు కూడా తమ జీవనోపాధి కోసం ఒక పని ఎంపిక చేసుకోవాలనే ఉద్దేశంతో సోమవారం కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళ లంతా ఉపయోగించుకొని వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ అతికం గిరి, కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధులు నాతి శ్రీనివాస్, నాతి గణేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త:*



కళ్యాణలక్ష్మి ౹ృ, షాది ముబారక్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం 93 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి ౹ృ, షాది ముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండవర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ౹ృ, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

### గడ్డం దశరథ గౌడ్



*ఆత్మకూరు(ఎం), జూన్ 2 ప్రభాతవార్త:*

మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటివారికి సేవ చేస్తున్నామని సామాజిక సేవకుడు, నంది అవార్డు గ్రహీత గడ్డం దశరథ గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన గట్టు అశోక్, ఐుశిగంపల శివనారాయణ గౌడ్ ఇటీవల వలు రోడ్డు ప్రమాదాలకు గురై గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల విజయ్, గర్దాసు లింగయ్య, ఎలిమినేటి వెంకటేష్, మజ్జిగ నరేష్, కదరే నవీన్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## రైతులు రెవిన్యూ సదస్సులను వినియోగించు కోవాలి

*.మాడుగులపల్లి, జూన్ 2ప్రభాత వార్త*



భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష ్యంగా,, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ఓఆర్ 2025) చట్టం అమలు లో భాగంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 నుండి 16 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు తెలిపారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ మండలంలోని 21 రెవిన్యూ గ్రామాల పరిధిలో, 3తారీకు న, అభంగా పురం, పాముల పాడు, 4 న గజలాపురం, చిరుమర్తి, 5న పూసల పాడు, భీమన పల్లి, 6 న, దాచారం, ఆగామోత్కూర్, 9న చెరువుపల్లి, కొయ్యలపాడు, 10 న, కుక్కడం, ఇందుగుల, 11న, గండ్రవాని గూడెం, మాడుగులపల్లి 12న తోపుచర్ల, కేశవా పురం, 13 న బొమ్మకల్, కన్నెకల్, 16 న కల్వల పాలెం, గోపాల పురం లలో ,తహసీల్దార్ ఎస్ సురేష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు ల ఆధ్వర్యంలో రెండు రెవెన్యూబృందాలుగా ఏర్పడి, రెవిన్యూ సదస్సులు నిర్వహిం చేందుకు, అధికారులను నియ ఎమి ంచినట్లు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించు కొని భూ సనస్యలను పరిషరించు కోవాలని తెలిపారు.

## చెన్నకేశ్వర స్వామి వార్షికోత్సవానికి శాశ్వత విరాళం అందజేసిన బూరుగు వెంకటేశం



*రామన్నపేట, జూన్2 ప్రభాత వార్త*

కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవానికి శాశ్వత నిధిలో భాగంగా రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు లింగయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బూరుగు దశరథ, బూరుగు వెంకటేశం, కుటుంబ సభ్యులు సోమవారం చెన్నకేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులకు 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చెన్నకేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణోత్సవానికి ఈ శాశ్వత విరాళం ఉపయోగపడుతుందని, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు. కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి దేవాలయంలో నిర్వహించే అన్నదాన, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నిధులను ఏర్పాటు చేశామని, చెన్నకేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నిధిని ఏర్పాటు చేయతల పెట్టామని అందులో భాగంగా బూరుగు లింగయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి రాధా కిషన్, గంజి నరేష్, సోమనరసింహ చారి (సుచిత్ర) గోపాల్, మునీశ్వర్,

# స్వార్థంతో ఆలోచించేవారు ఎప్పటికీ నాయకులు కాలేరు

## క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరేసిన ఎమ్మెల్యే

*మునుగోడు జూన్ 02 ప్రభాత వార్త*





గ్రామ,మండల స్థాయిలో స్వార్థంతో ఆలోచించే వ్యక్తులు ఎప్పటికీ నాయకులు కాలేరని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ వందన స్వీకరణ మధ్యలో జాతీయ జెండా ఎగరవేశారు. తదనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శం నియోజకవర్గం తీర్చిదిద్దడానికి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ క్యాంపు కార్యాలయం నాది కాదు మీదిని నియోజకవర్గ ప్రజల అని ఈ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే ఉద్దేశంతోనే సొంత ఖర్చులతో నూతనంగా ఆధునికరించాలని అన్నారు. నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలనీ అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటానని అన్నారు. మనకోసం మనం అక్కడ స్వార్థమని రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బతకాలని అన్నారు. మనమంతా ఒక్కటే మనందరం ఐకమత్యంగా ఉండి భవిష్యత్తు తరాలకు చాటింగ్ చెప్పడానికి జండా పండగలు ఘనంగా చేయాలన్నారు. నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతో పాటు మీరందరూ కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనీ అన్నారు. అందరం కలిసి పనిచేసే అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేం రెడ్డి సురేందర్ రెడ్డి, నారబోయిన రవి, వేంరెడ్డి జితేందర్ రెడ్డి, బూడిద లింగయ్య యాదవ్, పందుల భాస్కర్, బొల్లం వెంకన్న, యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ నల్గొండ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, ఎండి అన్వర్,దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో అక్రమాలు చేస్తే ఊరుకోనే ప్రసక్తే లేదు

**..ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా పేద వాళ్లకు ఖర్చు చేయాలి .**

**.ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి**

*మునుగోడు జూన్ 02 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, నిర్మాణంలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోనే ప్రసక్తే లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మునుగోడు మండలంలోని చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణ ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, ఇన్చార్జి ఎమ్మార్వో నరేష్, ఎంపీఓ స్వరూప రాణి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అనిత, స్వామి, మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకన్న, వెదిరే విజయేందర్ రెడ్డి, అనంత లింగస్వామి,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ తాటికొండ సైదులు, మాజీ ఉపసర్పంచ్ పోలగోని ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

### దళిత నాయకులకు ఘోర అవమానం...?





ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులకు, దళిత మాజీ ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం లేదని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో రాజకీయంగా మెప్పును పొందాలనే దురుద్దేశంతో గ్రామ మాజీ సర్పంచ్ భర్త ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఆయన అనుచరులతో దళిత కాలనీలో ఏర్పాటుచేసిన ప్రచార ప్లెక్సీ లలో దళిత మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఫోటోలే కాకుండా సాక్షాత్తు ఇందిరమ్మ కమిటీ సభ్యులైన చింతల భిక్షం ఫోటోను కూడా ఫోటోకాల్ ప్రకారం ప్రచార ప్లెక్సీలో వాడకుండా దళిత నాయకులను ఘోర అవమానపాలు చేసిండు అంటూ గ్రామ మాజీ సర్పంచ్ భర్త తో దళిత నాయకులు వాగ్దానానికి దిగారు.అలాగే దళితులమనే మమ్ములను చిన్న చూపు చూస్తున్నారని మాకు ఆత్మగౌరవం ఉందని రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మేమేంటో చూపిస్తామని హెచ్చరించిన సంఘటన మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*మర్రిగూడ,2జూన్.ప్రభాతవార్త:*



మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు. మండలంలోని చౌరస్తాలో గల తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి వెలిగించి ఘన నివాళులర్పించారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ సర్పంచులు జంగిలి రవి, వెన్నమల్ల నర్సింహ, ఐతపాక జంగయ్య, మారనేని లుడాడయ్య, కొట్టం రమేష్‌యాదవ్, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు వెంకటంపేట బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కొలుకులపల్లి శంకర్, ఎరుకొండ రాము, మండల నాయకులు రావుల రాములు, మారనేని ప్రశాంత్, ఎలిమినేటి సత్తిరెడ్డి, కుక్కడపు మత్స్యాలుగౌడ్, ఎండి అశ్వక్, సిలువేరు యాదయ్య, చాపల రవియాదవ్, ఎడ్ల మల్లేష్ యాదవ్, మొండె లింగయ్యయాదవ్, గోపిశెట్టి వెంకటేష్, కొట్టం శ్రీనివాస్‌యాదవ్, సిలువేరు యాదయ్య, గొట్టముక్కల ప్రకాష్, మాదగోని మహేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుతల లవకుమార్, గ్యార వెంకటేష్, రామావత్ శ్రీను నాయక్, మారగోని సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కొండమల్లేపల్లి,2జూన్.ప్రభాతవార్త:*

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో అధికారులు ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఎంపిడివో కార్యాలయాల్లో ఎంపిడిఓ బాలరాజురెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అజ్మీర రమేష్, విద్యుత్ డిఈ కార్యాలయంలో డిఈ విద్యాసాగర్, వివిద ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఈవో డాకునాయక్,ి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్‌రెడ్డి,ి శివ, కైసర్‌ఖాన్, బొడిగె శంకర్‌గౌడ్, పెద్దిశెట్టి సత్యం, అంగన్వాడీ టీచర్లు, వివిద పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## అమరుల త్యాగాల ఫలితమై తెలంగాణ రాష్ట్రం



*. మునుగోడు జూన్ 02 ప్రభాత వార్త*

అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సత్యం అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరేశారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గులాబీ జెండాను కూడా ఘనంగా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష తో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. నానాటి మలిదశ ఉద్యమ ఉదంతాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పొలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్యగౌడ్, మదనబోయిన పరమేష్, మేకల శ్రీనివాస్ రెడ్డి, యడవెల్లి సురేష్, దాం నరసింహ, కందుల లింగస్వామి, అయితగోని విజయ్, దోటి కరుణాకర్, బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు, కంబాలపల్లి యాదగిరి, జీడిమడ్ల జలంధర్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, జంగిలి సాంబయ్య, నందిపాటి అంకన్న, ఐతరాజు పర్వతం, దుబ్బ రాజశేఖర్, పందుల రాజేష్, వరంగంటి శంకర్, సురిగి రవి, యాదయ్య, సింగపంగ నరేష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి.

*.నేటి నుంచి 16 వరకు*

*మునుగోడు జూన్ 02 ప్రభాత వార్త*

నూతన భూభారతి చట్టం ప్రతిష్ట అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు మండలం తహసిల్దార్ నేలపట్ల నరేష్ అన్నారు. మండలంలోని 20 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అధికారులు స్వీకరించనున్నామని తెలిపారు. గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ వివరాల ప్రకారం తేదీ: 03న గూడపూర్,జమస్తాన్ పల్లి, 4న చీకటిమామిడి,చోల్లేడు,5న కల్వలపల్లి,కొంపల్లి, 6న ఊకోండి,చలిమెడ, 9న పులిపలుపుల, కల్వకుంట్ల, 10న పలివెల,కోతులారం, 11న కచలాపురం, ఇప్పర్తి, 12న రత్తిపల్లి, కిష్టాపురం, 13న సింగారం,సోలిపురం, 16న మునుగోడు, కొరటికల్ గ్రామ పంచాయతీ భవనం వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. కావున రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోగలరని కోరారు.

## చారిత్రక ఉత్సవాలు

*మర్రిగూడ,2జూన్.ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12సంవత్సరాలు పూర్తయి 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు ఇవి అని బిజెపి మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ అన్నారు. మండల బిజెపి కార్యాలయంనందు జాతీయజెండా ఆవిష్కరించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల నుండి వచ్చిన తెలంగాణ అని,త్యాగమూర్తులనుండి వచ్చిన తెలంగాణ,బలిదానం చేసిన తెలంగాణ బిడ్డలకు మర్రిగూడ మండల బిజెపిశాఖ ఆధ్వర్యంలో వారికి సంతాపం తెలుపుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో గ్యార గోపాల్,కేసరి రవీందర్‌రెడ్డి,పందుల రాములుగౌడ్,వేనేపల్లి శ్రీనివాస్‌రావు,మండల ప్రధాన కార్యదర్శులు చాపల వెంకటేష్,రాకొండ ప్రదీప్‌రెడ్డి,గ్యార యాదగిరి, ఉపాధ్యక్షులు గ్యార రామలింగం,కుమారస్వామి,అంబాల రమేష్‌గౌడ్,పంగా యాదయ్య,పిట్టల చంద్రమౌళి,శ్రీరామ్‌గౌడ్,వడ్డేమాన్ సైదులు,వెంకటంపేట శేఖర్,అధ్యక్షులు,కార్యకర్తలు,నాయకులు,పాల్గొన్నారు.

# అండర్ పాస్ పనులను పరిశీలించిన వేముల

**చిట్యాల, జూన్ 2, ప్రభాత వార్త**

చిట్యాల లోని జాతీయ రహదారిపై బస్టాండ్ దగ్గర జరుగుతున్న మట్టికట్ట, అండర్ పాస్ పనులను ఏం ఎల్ ఏ వేముల వీరేశం పరిశీలించారు. ఇంజనీర్ ప్రవీణ్, సూపర్వైజర్ బేస్వెందర్ సింగ్ లతో అండర్ పాస్ గురించి మాట్లాడారు. ప్రజల అవసరాల రీత్యా అండర్ పాస్ అవసరమని అందరి కోరిక మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ప్రజల సౌకర్యం



కొరకు అండర్ పాస్ మంజూరు కు అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. 10 ఎత్తు 11 వెడల్పు తో అండర్ పాస్ నిర్మించే పనులు త్వరగా చెయ్యాలని కాంట్రాక్ట్ అధికారులకు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, జడల చిన్నమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, కాటం వెంకటేశం, రెమిడాల లింగస్వామి, బోడ స్వామి, పోకల అశోక్, దేశపాక రాజేష్, బొబ్బిలి రాంరెడ్డి, పోకల యేసురత్నం, సిలివేరు శేఖర్, ఏర్పుల పరమేశ, చెరుకుపల్లి శ్రీశైలం, సాగర్ల గోవర్ధన్, దామనూరు అశోకు, పోషబోయిన నరసింహ, బోడ శ్రీను, చొలేటి శ్రీకాంత్,రుద్రరపు లింగస్వామి, వనమా నికిల్, కరీం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు, మున్సిపాల్ కార్యాలయం నందు, ।దిదిళీ కార్యాలయం నందు, లీశిదివీ కార్యాలయం నందు, లీళివీ కార్యాలయం నందు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు, శితిదిళీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించిన., నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలని నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో



ఆదేశాలు ప్రకారం నేడు ఈ వేడుకలని నిర్వహించాం..దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చింది కాంగ్రెస్ పార్టీ..పోయిన ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పు చేశారు.. అభివృద్ధి మాత్రం చేయలేదు...అందుకే తెలంగాణ ప్రజలు తిరిగి ఇందిరమ్మ రాజ్యంకు పట్టం కట్టారు.ప్రజా ప్రభుత్వం ఎర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది..ఈ ప్రభుత్వం...దేశంలోనే తెలంగాణ రోల్ మొడల్ గా ఉండాలని రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు...ఈ రోజు బిసి కులగణన చేసింది కాంగ్రెస్ పార్టీ..ఈ దేశంలో పేదరికం, ఆకలి చూసిన వ్యక్తి రాహుల్ గాంధీ సోనియా గాంధి గారి త్యాగ ఫలం ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రచిత శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి అధికారులు స్థానిక కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య: అంబటి

**కట్టంగూర్, జూన్ 2, ప్రభాతవార్త**

తల్లిదండ్రులు తమ పిల్లలను సుశిక్షి తులైన ఉపాధ్యాయులు గల ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉచితంగా నాణ్యమైన విద్యను పొందాలని,ప్రభుత్వ బడులను కాపాడుకో వాలని మండల విద్యాశాఖాధికారి అంబటి అంజ య్య పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియస్ యుటీయఫ్) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతాను సోమవారం కట్టంగూరు మండల కేంద్రంలో వారు జండా ఊపి ప్రారంభించారు. విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, వినూత్నమైన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ సౌకర్యం మరియు డిజిటల్ తరగతుల ద్వారా ఆధునిక పద్ధతులతో విద్యాబోధన గావిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె. బద్రినారాయణ, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నర్రా సరళ, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్ట రాములు, దేశపాక కృష్ణ, మండల నాయకులు కె.నాగలక్ష్మి ఙ, జె.మీనయ్య, నామా వెంకటేశ్వర్లు,



యస్.రాజశేఖర్ రెడ్డి, సౌజన్య, గఫూర్, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, మురారి, యాదయ్య, వెంకటయ్య, మురళీకృష్ణ, వసంత పాల్గొన్నారు. తదుపరి జాత మండలంలోని పామనగుండ్ల, ముత్యాలమ్మ గూడెం, దుగినవెల్లి, కల్మెర, మునుకుంట్ల, ఈదులూరు, ఐటి పాముల, చెరువు అన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి గ్రామాలలో గ్రామ పెద్దలను, తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై

# తెలంగాణా అవతరణ దినోత్సవం రోజున వినూత్న కార్యక్రమం



**కట్టంగూర్, జూన్ 2, ప్రభాతవార్త**

పెరిందేవి గూడెం గ్రామంలో ఆర్టీఐ, హుమెన్ రైట్స్ ఆక్టివిస్ట్ ఉబ్బని రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల మంచి జ్ఞానం తో పాటు, క్రీడలు , మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ తో పాటు ఐఐఐటి లాంటి స్కూల్ లలో మంచి విద్యని పొందవచ్చని, ఎలాంటి ఖర్చు లేకుండా ఇంజనీరింగ్ వరకు ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం విద్యని అందిస్తుందని, చదువుని కొడకుండా, చదువుకునే విధంగా ఉండాలని పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామం లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరందాసు పావని, అంగన్వాడీ టీచర్ అనిత,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాయి మణికంఠ ఆలయ పూజల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**కట్టంగూర్, జూన్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సాయి మణికంఠ దేవాలయం వార్షికోత్సవంలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని శ్రీ సాయి మణికంఠ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నకిరేకల్ మార్కెట్ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరామ్, మాజీ ఎంపీపీ జెల్ల ముత్తిలింగయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు చౌగోని జనార్దన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు పోగుల నరసింహ, పోగుల అంజయ్య, మేడి రాములు, వార్డు మెంబర్లు, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, ఐతగోని సైదులు, బిఆర్ఎస్ యూత్ నాయకులు పోగుల సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# నిత్య యోగ సాధన ప్రతి ఒక్కరికి అవసరం



**చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

నిత్య యోగ సాధన ప్రతి ఒక్కరికి అవసరమని, దినచర్యలో ఒక గంట సమయం ఆరోగ్యానికి సమకూర్చుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. 11వ యోగ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుస్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా మాస ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందిచే యోగా శిక్షణ చేయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నూజహత్ ఫాతిమా, చిట్యాల ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ తయ్యబా కౌసర్, సీనియర్ యోగ ఇన్స్పెక్టర్ కే భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి కల్పించుకోవాలి



**చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

యువత స్వయం ఉపాధి కల్పించుకోవాలనీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం చిట్యాల పట్టణంలో బక్కతట్ల యశ్వంత్, సాయిలు నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. వ్యాయామ పరికరాలతో ఆయన స్వయంగా కొద్దిసేపు వ్యాయామం చేసి పరిశీలించారు. ని కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్ తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించి, జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్టా పద్మ బొందయ్యా, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, సీనియర్ ఉద్యమ కారుడు పోలేపల్లి సత్యనారాయణ, రుద్రవరం యాదయ్య, అగు అశోక్ యాదవ్, నేలపట్ల సంతోష్ గౌడ్, ఆవుల అంజి యాదవ్, ఆవుల ఆనంద్, జెరోం ప్రసాద్, జిట్టా కృష్ణ, కూరెళ్ళ సురేష్, రవీందర్రావు, ఎలిమినేటి అంజయ్య తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఎగరవేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ .ప్రతినిధి ..ప్రభాత వార్త జూన్ 2** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి అధికారులతో సమావేశమయ్యారు. జిల్లా అభివృద్ధికి అధికారులు ఎప్పటిలాగే కృషి చేయాలని, ప్రభుత్వ ప్రాధామ్యా పథకాల అమలతో ఎప్పటికప్పుడు నల్గొండ జిల్లా ను ముందుంచేలా చూడాలని కోరారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న 100 రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ కార్యాలయంలోప్రారంభించి, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.



రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ,పిడి రాజకుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 02:*



మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి అనంతరం ఉత్సవాలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు ఇదని ఎందరో అమరవీరుల త్యాగ ఫలం కోట్లాది ప్రజల పోరాటం తెలంగాణ బాపు కెసిఆర్ గారి ఉద్యమ నాయకత్వం పోరాట పటిమ వల్ల రాష్ట్ర ఏర్పాటు సాధ్యమయిందని రాష్ట్ర ప్రజలు కెసిఆర్ గారి పేరు జన్మ జన్మ లకు మరచిపోరని అన్నారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు చవ్వా నాసర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ మాజీ ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకటరెడ్డి యూత్ అధ్యక్షులు జాటావత్ రమేష్ బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్ ఎస్సి సెల్ అధ్యక్షులు సత్తయ్య సీనియర్ నాయకులు మేరావత్ హాతీరాం అంగోత్ కొట్యనాయక్ వీరబోయిన మల్లికార్జున్ మహేశ్వరం రాంబాబు ఇరిగిరవి నర్సింగ్ వెంకటేశం రాచమళ్ళ అంజనేయులుకోమల్ల బుచ్చిబాబు లింగాల మొగులయ్య జూపల్లి గోపి కోమల్ల సైదులు నాగేండ్ల శివారెడ్డి చెన్నేబోయిన లక్ష్మయ్య రాపర్తి సైదులు వల్లపు ఎల్లయ్య దండెం శ్రీను పాతనబోయిన వనమాలు బత్తుల అబ్బయ్య అంగోత్ స్వామి సయ్యద్ బాబు జటవత్ శ్రీను పాల్గొన్నారు

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి.
# ఎం ఈ ఓ శ్రీనివాస్

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 02:*

మండలంలోని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకుఅందరు కృషి చేయాలని ఓ ఎం ఈ ఓ కే శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్సి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో జాతీయ జెండాను ఆవిష్కరించి బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5సంవత్సరాల పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల ఆరో తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ వల్లపైన ప్రత్యేక చర్య తీసుకుంటున్నందున సంబంధిత ఉపాధ్యాయులు అందరూ



తప్పనిసరిగా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ బడులు బలోపేతంగా ఉండే విధంగా సూచించారు. అనంతరం తిరుమలగిరి మండల కేంద్రంలోని సెంటర్లో ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల సమక్షంలో వడిభాట కార్యక్రమాలు సంపాదించిన దోస్త్రీర్ణం ఆవిష్కరించి ర్యాలీని నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు అమృతయ్య ,సరోజినీ దేవి ,పత్తిపాటి వినయ్ కుమార్, భాను , గౌస్య కుమారస్వామి, వెంకటేశ్వర్లు , నాగ సిద్ధార్థ, రాములు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి

### సీఐ జి.జనార్దన్ గౌడ్

**హాలియా ప్రభాతవార్త జూన్ 2** క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.జనార్దన్ గౌడ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణం గ్రామ పోలీస్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసించి గడచిన పదవ తరగతి వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను అభినందిస్తూ మెడల్ అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.సీఐ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో రాణించి ఐఐటీ,ఐపీఎస్,ఐఏఎస్ లను సాధించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. పేదరికాన్ని జయించే శక్తి ఒక విద్యకే ఉందని తాము ఈ స్థాయిలో ఉన్నామంటే చదివే ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గడచిన పదవ తరగతి వార్షిక పరీక్షలో 574 మార్కులు సాధించిన పి.హర్షిత్ అనే విద్యార్థి పై చదువులు చదివి స్తోమత లేకపోవడంతో హాలియా ఎస్ఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి ఇంటర్మీడియట్ అభ్యసించేందుకు రెండు సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను తానే చెల్లిస్తానని విద్యార్థికి భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్ ఐ సతీష్ రెడ్డి దాతృత్వంతో పలువురు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి,ఎంఈవో గుండా కృష్ణమూర్తి, తహసిల్దార్ రఘు,ఆర్ ఐ నవీన్,విపివో శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఎస్ఆర్, నల్గొండ కు ఆలిండియా ఉత్తమ ర్యాంకులు..

*నల్గొండ. ప్రభాతవార్త .జూన్ 2*





సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో నల్లగొండ పట్టణం చర్లపల్లిలోని ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన సపావథ్ పవన్‌కు ఆలిండియా స్థాయిలో 204 ర్యాంకు సాధించి సత్తా చాటాడు. అదే విధంగా బర్మావత్ సుమన్‌కు ఆలిండియా స్థాయిలో 1049 ర్యాంకు వరించింది. ఈ సందర్భంగా కళాశాల జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ అధ్యాపక బృందం కలిగి ఉండి క్రమశిక్షణ, ఉత్తమ విద్యాబోధన వల్లే ఈ ర్యాంకులు సాధ్యం అయ్యాయన్నారు. ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోశ్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, నల్లగొండ బ్రాంచ్ అసిస్టెంట్ జోనల్ సతీశ్‌రెడ్డి, డీన్ కిషోర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఏవో సరితా రెడ్డి అధ్యాపకులు , వర్ధన్, శ్రీను, ప్రసన్న తదితరులు విద్యార్థులను అభినందించారు.




# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూన్ 2*



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సోమవారం కేవలం 15 మంది ఫిర్యాదుదారులు మాత్రమే ఫిర్యాదులను సమర్పించగా, ఆ ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదును పంపిస్తూ సాధ్యమైనంత త్వరగా ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుకు పరిష్కారాన్ని తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కాకపోతే ఎందుకోసం కాలేదో ఆ వివరాలను సైతం తెలియజేయాలని, అలాగే కలెక్టర్ కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగానికి సైతం వెంటనే ఫిర్యాదు పరిష్కారం పై తెలియజేయాలని చెప్పారు .మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆమె ఆదేశించారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఫిర్యాదులను స్వీకరించారు.

# ఘనంగా
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 2:*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీ, అనుమల మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రఘు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సతీష్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, జిల్లా నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు,ఓబీసీ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, తాజా స్థానిక కౌన్సిలర్ తక్కలపల్లి సైదులు,ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, గడ్డం రమణయ్య, చెరుకుపల్లి ముత్యాలు, బాబుదిన్, అన్వర్,చవ్వాకుల రాజు, సుధాకర్ రెడ్డి, ఒట్టిగోట్టి శ్రీనివాసులు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్, చందు నాయక్,బొంగరాల యేసు రాజు, యాదగిరి రెడ్డి,లింగాల ప్రభాకర్, అక్బర్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు....

## సీఎం సభ ఏర్పాటు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

తుర్కపల్లి, జూన్ 2 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ షెడ్డు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను, హెలిపాడ్ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా





అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ స్థలాలను నేటి నుండి పోలీసుల అధీనంలోకి తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,డిపిఒ సునంద, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, డిఆర్డిఓ నాగిరెడ్డి ఇరిగేషన్ డి ఈ శైలేందర్, డిఎంహెచ్వో మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్



శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు

## సమగ్ర సస్యరక్షణతో చీడ పీడలనివారణ



### వ్యవసాయ శాస్త్రవేత్త పద్మావతి

నేరేడుచర్ల, జూన్2, ప్రభాతవార్త:

వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే చీడపీడల ఉదృతి తగ్గించవచ్చని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి సూచించారు. వికసిత్ కృషిసంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వరి పైరులో ఆశించె దోమ, కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్ళు యాజమాన్య పదత్తుల గురించి వివరించారు. రైస్ క్లినిక్ యాప్ గురించి తెలిపారు. తక్కువ ఖర్చు తో అధిక దిగుబడి సాదించుటకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకోవాలని కోరారు. నేరుగా విత్తె వరిసాగు లో యాజమాన్య పదత్తుల పై ఆవగవాన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తనరకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి పెరుగుతుందని ,తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సేంద్రియ వ్యవసాయం, సమర్ధ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటిఅంశాలపైవివరించారు. కే .వి.కే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ డి.నరేష్ రైతులకు భూసార పరీక్ష కు మట్టిని సేకరించే విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను గురించి వివరించారు.మండల వ్యవసాయ అధికారి జావేద్ ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించేలా రైతులు ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ , ఇఫ్కో ప్రతినిధి శరత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి,2జూన్.ప్రభాతవార్త:

పోచంపల్లి బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఖాతాదారులకు సూచించారు.సోమవారం కొండమల్లేపల్లి పోచంపల్లి బ్యాంకు వార్షికోత్స వం, ఖాతాదారుల సమావేశంలో సిఈవో శ్రీ సీత శ్రీనివాస్తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఖాతాదారులకు ఎల్లవేళా సేవలందించడానికి బ్యాంకు సిబ్బంది అందుబాటులో ఉంటారని కొండమల్లేపల్లి ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులు,రైతులు, ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని అన్నారు.తక్కువ వడ్డీతో




రుణాలు అందజేస్తున్న బ్యాంకు పోచంపల్లి బ్యాంకు అన్నారు.అనంతరం కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మేగావత్ తావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడి కుటుంబానికి బ్యాంకు ఖాతా ఉన్నందున ప్రమాద బీమా కింద నామినీకి లక్ష రూపాయల చెక్కును అందించారు.ఒక సంవత్సరంలోనే బ్యాంకు డిపాజిట్లు 6కోట్లు,డిపాజిట్లు 13కోట్ల 50లక్షలు మొత్తంగా 19కోట్ల 50లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని,ఇట్టి వ్యాపారానికి సహకరించిన కొండమల్లేపల్లి పట్టణవాసులకు,ఖాతాదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పులిజాత సతీష్,అకౌంటెంట్ వనం భాగ్యశ్రీ,ఆఫీసర్లు గంజి శివకుమార్,పోలపల్లి కోటయ్య,సామలేటి రమేష్,సత్యనారాయణ, ఖాతాదారులు చిట్టేడు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, కేసాని లింగారెడ్డి,పాంపాటి శ్రీధర్, వినోదాచారి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ కార్యాల యంలో ఉమేశ్, పోలిస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్ సిబ్బంది తో లకిసి జాతీయ పతాకావిష్కరణ చేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ సాధనకు ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకుని నివాళులు అర్పించారు. కార్యక్రమాలలో మండల, పట్టణ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, మాజి



ప్రజాప్రతినిధులు,ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి విరాళం

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 2

ఇటీవలి పునర్నిర్మించిన ముత్యాలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య 20,000 రూపాయలు అందజేశారు.అదే విధంగా పార్టీ సీనియర్ నాయకులు వడ్డేగోని నరసింహ 30,000 రూపాయల విరాళం అందజేశారు.ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన నాయకులకు ఆలయ కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అమరులకు టిఆర్ఎస్ నివాళులు



కట్టంగూర్, జూన్ 2, ప్రభాతవార్త

కట్టంగూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ అమరవీరుల కు ఘనంగా నివాళులర్పించారు. కట్టంగూర్ టౌన్ అధ్యక్షులు చౌగోని జనార్దన్ గౌడ్ జెండా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాల నరసింహగౌడ్, పిట్టంపల్లి మాజీ సర్పంచి పనస సైదులు, మల్లారం మాజీ సర్పంచి దాసరి సంజయ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, పోగుల నరసింహ, పోగుల అంజయ్య, మేడి రాములు, అంతటి అంజయ్య, జిల్లా యాదయ్య, యరుకల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్లు రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నాగేష్, బిఆర్ఎస్ నాయకులు కల్లెం నాగేష్, పోగుల తిరుమలేష్, ఉపేందర్ రెడ్డి, గోగు సైదులు, ఐతగోని చంద్రయ్య, ఐతగోని నాగయ్య, విశ్వనాథుల సత్యనారాయణ, బిఆర్ఎస్ యూత్ నాయకులు పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జింకను రక్షించిన ఫారెస్ట్ అధికారులు

తుర్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, పొట్టి మర్రి తండ గ్రామాల మధ్య వ్యవసాయ బావిలో కొండ గొర్రె( జింక) ఆదివారం పడ్డట్టు సమాచారం తెలవడంతో అటవీ శాఖ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకొని అట్టి జింకను గ్రామస్తుల నుండి స్వాధీన పరచుకున్నారు .తుర్కపల్లికి తీసుకొని వచ్చి సోమవారం రోజున పశు వైద్యశాలలో డాక్టర్ తో వైద్యం చేపించి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించిన తర్వాత పై అధికారుల ఆదేశాలు మేరకు అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## నాణ్యమైన విత్తనాలు వాడితే అధిక దిగుబడి సాధించవచ్చు

హుజూర్నగర్ టౌన్,జూన్ 2,ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనాలను వాడటం వల్ల అధిక దిగుబడితో పాటు లాభాలు పొందవచ్చని ఏరువాక నల్లగొండ జిల్లా శాస్త్రవేత్త రాజా మధు శేఖర్ అన్నారు. సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం హుజూర్నగర్ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయము లో నాణ్యమైన విత్తనము-రైతన్నకు నేస్తం అవగాహన కార్యక్రమం మార్కెట్కమిటీ చైర్మన్ రాధిక అరుణ్కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం యొక్క ప్రాముఖ్యత, మరియు నాణ్యమైన విత్తనము ఉపయోగించడంలో లాభాలను రైతులకు వివరించారు. మంచి నాణ్యమైన విత్తనము వాడినప్పుడు పది నుంచి పదిహేను శాతం దిగుబడు లు పెంచుకోవచ్చని, అలాంటి విత్తనాలతో రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరు లకు తక్కువ ధరలకు అందజేయాల ని తెలిపారు. హుజూర్నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవి రామావత్ మాట్లాడుతూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని రైతులను కోరారు. మండల వ్యవసాయ అధికారి స్వర్ణ మాట్లాడుతూ రైతులకు విత్తన శుద్ధి యొక్క ప్రాముఖ్యత సేద్యం లో తీసుకోవాల్సిన మెలకువలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ముఖ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించుకొని మంచి దిగుబడిని పొంది ఆర్థికంగా లబ్ధిపొందాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ విత్తన మినికిట్ లు రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*మాడుగులపల్లి, జూన్ 2ప్రభాత వార్త*

మరుగున పడ్డ, తెలంగాణ ఆకాంక్షలకు తిరిగి ప్రాణం పోస్తూ..తెలంగాణ రైసింగ్ అను నినాదం తో కాంగ్రెస్ ప్రభుత్వం, అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, ప్రగతి పథం.. సకల జనహితం.. ప్రజా ప్రభుత్వం. అను నినాదం తో అభివృద్ధి పథం లో, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని,రాష్ట్రం ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకొని అనేక రంగాలలో అగ్రగామిగా నిలిచిందని, తెలంగాణ ను దేశం లోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిపెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు మండలం లోని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ తిరుమల స్వామీ ఆధ్వర్యంలో , పోలీస్ స్టేషన్ లోఎ ఎస్ ఐ జాఫర్ ఆధ్వర్యంలో , తహసీల్దార్ కార్యాలయంలో




తహసీల్దార్ సురేష్ కుమార్,, మండల సమాఖ్య కార్యాలయం లో ఎ పిఎం భాషపాక చంద్ర శేఖర్ , పూసల పాడు గ్రామం లో, పంచాయతీ కార్యదర్శి సునీత. మండల కేంద్రం లో రాష్ట్ర రహదారి పై,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు జెర్రీ పోతుల రాములు గౌడ్, మోసిన్ అలీ, మోలాలి, ఏడుకొండలు సమక్షంలో , ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ దీపాలతో, అలంకరించి జాతీయ జెండాను ఎగురవేసి కార్యాలయ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు మిఠాయిలు పంచుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం

*మిర్యాలగూడ. జూన్ 2 ప్రభాతవార్త:*

పేదలకు మెరుగైన, నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం( సీఎంఆర్ఎఫ్ ) అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. సోమవారం పట్టణంలోని 4వ వార్డ్ పరిది లో గల ఈదులగూడెం వాస్తవ్యులు చి మట లింగ య్య కుటుంబ సభ్యులకు రూ 1,75,000/ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చె క్కును వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చల్ల నాగమ్మ వెంక న్న యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త



సంక్షేమ పనిచేస్తూ వారికి అండగా ఉంటానన్నారు. అనంతరం బాధితులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, చిమట వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగంచేసుకోవాలి

*మిర్యాలగూడ. జూన్ 2 ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ ఓ ఆర్ 2025 ) చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు క్షేత్రస్థాయిలో భూ సమస్యలను తెలుసుకునేందుకు గాను ఈనెల 3 నుండి 19 వరకు మండలంలోని 24 రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు నున్నట్లు ఇన్చార్జి తహసీల్దార్ జె. శ్రీనివాస శర్మ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రెవె న్యూ సదస్సుల నిర్వహణకొరకు తనతోపాటు, నాయబ్ తహశీ ల్దార్ కే. రజనీకాంత్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం నిర్ణి త సమయంలో నిర్దేశి త ప్రదేశంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 3న తుంగపాడు, తక్కెళ్ళపాడు, 4న హైదలాపురం, నర్సింహులగూడెం, 5 న చింతపల్లి, తడకమళ్ళ, 6న కొత్తగూడెం, యాదగిరి పల్లి, 9న గూడూరు, ఉట్లపల్లి,10న కిష్టాపురం, కాల్వపల్లి, 11 అన్నారం, గోగు వారి గూడెం, 12న జప్తి వీరప్ప గూడెం, ఆలగడప, 13న వెంకటాద్రిపాలెం, రాయినిపాలెం, 16న ముల్కల కాలువ, రుద్రారం, 17న మిర్యాలగూడ, చిల్లాపురం, 18న ఐలాపురం, 19న నందిపాడు రెవిన్యూ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట నాయబ్ తహసిల్దార్ రజనీకాంత్, ఆర్ ఐ లు ఠాకూర్ రామకృష్ణ, సత్యనారాయణ లున్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

*త్రిపురారం. ప్రభాతవార్త.*

తమ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా ఆవిర్భవించిన స్వరాష్ట్రం తెలంగాణ ఆ దిశలో పయనిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుంది. అందులో భాగంగానే సోమవారం మండల కేంద్రంలోని ప లు ప్రభుత్వ కార్యాలయా లతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఆయా విభాగాల అధిపతులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లీల జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గాజుల ప్రమీల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి, నాయబ్ తహసిల్దార్ శ్రీదేవి, పలు రాజకీయ పార్టీలు చెందిన నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ము డి మాళ్ళ బుచ్చిరెడ్డి, దానా వ త్ భాస్కర్ నాయక్,అనుము ల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డి, జయరాం నాయక్, కామర్ల జానయ్య, పామోజు వెంకటాచారి, ధైద శీను, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనంతరెడ్డి, మడుపు శ్రీనివాస్, బైరం కృష్ణ, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, కల్పన, భరద్వాజ్, ఏ పీ ఎం అశోక్ లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వై. ప్రసాద్, మండల వైద్యాధికారి మాలోత్ సంజయ్ నాయక్, మండల పశువైద్యాధికారి చిట్యాల నాగేంద్ర, ఏవో పార్వతి చౌహన్, ఎంఈఓ రామావత్ రవి నాయక్, విద్యుత్ ఏఈ అడావత్ బాలునాయక్, పశువైద్యాధికారి డాక్టర్ శశికళ, కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు, ఏ ఆర్ఎస్ అధిపతి డాక్టర్ లింగయ్య తదితరు లు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దుగ్గేపల్లిలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఎంసి వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ తో పాటు పలు గ్రామాలలో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఘనంగా కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి

*రామన్నపేట, జూన్ 2 ప్రభాతవామ్తండలి*

కేంద్రంలో కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గుర్రం యాదగిరిరెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సందర్భంలో పేద ప్రజల కొరకు పాటుపడి, ప్రజల మన్ననలు బడుగు వెంకటయ్య పొందాడని పోరాడే వానిదే ఎర్రజెండా అన్న నినాదంతో ప్రతి గ్రామంలో తిరుగుతూ గ్రామ శాఖలను ఏర్పాటు చేసి పార్టీ ప్రతిష్టతకు నిరంతరం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు .సిపిఐ మండల పార్టీ కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ రామన్నపేటలో ఎర్రజెండా పార్టీ అంటే బడుగు వెంకటయ్య అని పేద ప్రజలకు అండగా ఉండే నిలువెత్తు మనిషి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య ,ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య ,రచ్చ యాదగిరి, కడమంచి జగన్నాథం పంతులు ,వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు, బడుగు సదా ,బడుగు రఘు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# ఘనంగా కంఠమహేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ వేడుకలు.

*. మోతె జూన్ 2 ప్రభాత వార్త.*



.మండల పరిధిలోని కర్కాయలగూడెంలో గౌడ సోదరులు శ్రీ కంఠమహేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు జల బిందెలతో, మహిళలు మంగళ హారతులతో స్వామివారి ఆలయానికి బయలుదేరి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.... గౌడ కులస్తులు సంతోష్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో గౌడ్ సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్విని చేసుకోవాలి

*నూతనకల్. జూన్ 02 ప్రభాతవార్త.*



.. భూ సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి (మంగళవారం) నిర్వ హించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తప -సీల్దార్ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం తహసిల్దార్ కార్యాల యంలో విలేకరులతో మాట్లా డుతూ ధరణి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 భూభారతి చట్టం ద్వారా రికార్డులలో తప్పుల సవరణ జరుగుతుందని తెలిపారు. 3 న ఎర్రపహాడ్ యడవెల్లి 4 న చిల్పకుంట్ల గుండ్లసింగారం 5న నూతనకల్ మాచినపల్లి 6 న తాళ్లసింగారం సోమ్లా తండా తండా టీ క్యా తండా బక్క హేమల తండా వెంకేపల్లి 9న మిర్యాల . అలుగునూరు. దిర్శన పెల్లి 10న లింగంపల్లి బిక్కుమల్ల 11న పెద్దనేమిల. కొత్త తండా గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*మోతె జూన్ 2 ప్రభాత వార్త..*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు ఎదుట అధికారులు జాతీయ జెండాని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం. వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, ఎస్సై యాదవేందర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ గోపాలరావు, కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి, మహిళా సంఘం అధ్యక్షురాలు రమణ, ఏవో అరుణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**నేరేడుచర్ల ,జూన్2, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్ల పట్టణము, మండలం లో ఘనంగా నిర్వహించారు,అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు స్వచ్ఛత సేవా సంస్థల ప్రతినిధులు, అధికారులు ఆయా కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ సురగి సైదులు, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జావేద్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్



బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు.పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవీందర్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ, బిఆర్ఎస్ కార్యాలయం వద్ద మండలపార్టీ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు, పెంచికల్‌దిన్న సహకార సంఘంలో చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, బిజెపి కార్యాలయంలో పట్టణ మండల పార్టీల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా కార్యక్రమాలలో ఎండిఓ సోమ సుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, ఆర్ఐ నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష, మాజీ కౌన్సిలర్లు రణ పంగనాగయ్య,షేక్ బాషా, తాళ్లూరి సాయి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ధూళిపాల ధనుంజయ నాయుడు, కొదమగుండ్ల నగేష్ ,సరికొప్పుల నాగేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, రాచకొండ అజయ్, తాళ్ల నరేందర్ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు,కేసిరెడ్డి శోభారెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, రాపోలు నవీన్, నోముల మల్లేశం, గంట సైదులు, జీలకర్ర రామస్వామి, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి,చిలక రాజు శ్రీను, జూలూరు అశోక్, రావుల సత్యం, కత్తి శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి రాములు ఆశయ సాధనకు అంకితం కావాలి



**హుజూర్‌నగర్ టౌన్,జూన్ 2,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు హుజూర్‌నగర్ మాజీ సర్పంచి, సిపిఐ నాయకుడు దివంగత చింతలపూడి రాములు ఆశయసాధన కై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన చింతలపూడి రాములు 42 వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన ఆయన మాట్లాడుతూ నీతికినిజాయితీ కి నిలువుటద్దం చింతలపూడి రాములు అని నమ్మిన ఆశయం సిద్ధాంతం కోసం తన యావత్ జీవితాన్ని అంకితంచేసిన మహనీయుడని,భూమి,భుక్తి కోసం సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి హుజూర్‌నగర్ డివిజన్ లో నాయకత్వం వహించి నిజాంనవాబు ను తరిమికొట్టి మడమ తిప్పని పోరాటం చేసి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. హుజూర్‌నగర్ తాలూకాలో ని ఎన్నో గ్రామాల్లో భూపోరాటా లు చేసి ప్రభుత్వ బంచరాయి భూమిని పేదలకు పంచడానికి చింతలపూడి రాములు ముందుండి పోరాటం చేశారని తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు యల్లావుల రాములు,నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు, మామిడి వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి,దొంతగాని సత్యనారాయణ, చింతలపూడి సుధాకర్,యల్లావుల రమేష్,మామిడి వెంకయ్య,జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్, చేన్నగాని సైదులు,వెంకటేశ్వర్లు,కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి నరసయ్య,జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు బహుకరణ



**మఠంపల్లి,జూన్ 02,ప్రభాతవార్త:**

మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 27 వేల విలువచేసే 34 కుర్చీలను సోమవారం దాతలు మండల వైద్యాధికారి సుధాకర్ నాయక్ కు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా మాచవరానికి చెందిన డాక్టర్ జిల్లేపల్లి నాసరయ్య, దొండపాడు కు చెందిన ఎర్రపాటి పుల్లయ్య , ఉష దంపతులు వైద్య సిబ్బంది ఉపయోగించుకునేందుకుగాను ఈ కుర్చీలను బహుకరించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జున సిమెంట్ పరిశ్రమ డాక్టర్ శ్రీహరి రావు డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలి



**హుజూర్‌నగర్ టౌన్,జూన్ 2,ప్రభాతవార్త:**

గంగమ్మ తల్లి అనుగ్రహం ఆశీస్సులతో సమాజం లో అందరూ సుభిక్షంగా ఉండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడ్డం అంజియాదవ్ ఆధ్వర్యం లో పట్టణ పరిధిలోని మాధవరాయనిగూడెం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాధవరాయినిగూడెం లో యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే గంగమ్మ జాతర గ్రామం లోని అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో, బందు మిత్రులతో కలిసి చేసుకునే ఈ పండుగ గ్రామము లో ఐక్యతకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, మర్రిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కడియం అశోక్, మేకల సైదయ్య,పట్టణవార్డు ల ఇంచార్జ్ లు శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, కర్నే కృష్ణ, వేముల అఖిల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**చింతలపాలెం, ప్రభాతవార్త, జూన్ 2:**



ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న జిలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శశాంక్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్న జీలుగ విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని, ప్రస్తుతం 30 క్వింటాలు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని పిఏసియస్ చింతలపాలెం ఆధ్వర్యంలో మంగళవారం నుండి రైతులకు పంపిణి ప్రారంభించటం జరుగుతుందన్నారు. జీలుగ విత్తనాలు కోసం పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్ రైతు వెంట తీసుకొని విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. 2.5 ఎకరాలకు ఒక బస్తా చొప్పున ఇవ్వటం జరుగుతుందని, 30 కేజీల బస్తా, సబ్సిడీలో రూ 2138 మాత్రమే అని తెలిపారు. ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**హుజూర్‌నగర్ రూరల్ ,జూన్ 2, ప్రభాతవార్త :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు హుజూర్‌నగర్ మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ పట్టణం లోని ఎంపిడివో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు జెండాఎగుర వేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవోలావణ్య,కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**హుజూర్‌నగర్ రూరల్,జూన్ 2, ప్రభాతవార్త:**



భూభారతి చట్టం అమలుకు వీలుగా, భూసమస్యల పరిష్కారానికి మండలంలోని అన్ని గ్రామలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహశీల్దార్ నాగార్జునరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. 3న వేపలసింగారం గ్రామపంచాయతీ లో,5 న లక్కవరం గ్రామపంచాయతీలో ,6 న అమరవరం, అంజలిపురం,అమరవరం గ్రామపంచాయతీలో ,9 న బూరుగడ్డ ,మర్రిగూడెం ,గోపాలపురం బూరుగడ్డ గ్రామపంచాయతీలో,10 న మాచవరం ,కరక్కాయలగూడెం మాచవరం యంపిపి పాఠశాల లో ,11 న లింగగిరి, శ్రీనివాసాపురం ,సీతారామపురం లింగగిరి గ్రామపంచాయతీ లో సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ నాగార్జునరెడ్డి ఆ ప్రకటనలో వెల్లడించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మఠంపల్లి, జూన్ 02, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయజెండా ఎగురవేసి రాష్ట్రఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ మంగరాథోడ్ ,ఎంపీడీవో కార్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఆర్ రవి,మండలవిద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ వెంకటాచారి,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి,పోలీస్‌స్టేషన్లో ఎస్సై బాబు జాతీయ జెండాను ఎగరవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**నేరేడుచర్ల ,జూన్ 2 ,ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తాము చదివిన పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. బాల్యమిత్రులు ఒకరి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు కోణతం వెంకట్‌రెడ్డి,మండలవిద్యాధికారి,ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణరెడ్డి,వల్లాలఅచ్చయ్య,పరంధాం,యాదయ్య, సైదిరెడ్డి, గుప్తా, వీరభద్ర శర్మ,రవీందర్,మేరిలలిత,జ్యోతి,పూర్వవిద్యార్థులు లావణ్య, వనిత, జ్యోతి, స్వాతి,సుజాత,నాగరాజు,సుధాకర్,వెంకటేశ్వర్లు,శీను,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయి, కష్టపడ్డ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి



*రాజాపేట, జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నష్టపోయి కష్టపడ్డ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమం సమయంలో కేసులు నమోదై ఐదు సంవత్సరాలపాటు కోర్టుల చుట్టూ తిరిగిన ఉద్యమకారులు సోమవారం తహసిల్దార్ ఇంద్రాకర్ అనితకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజు వారు తహసిల్దార్ కు తహసిల్దార్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బస్సు పాసులు అందించాలని 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని 30 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. 2009 డిసెంబర్ మాసంలో తెలంగాణ ఉద్యమం సమయంలో తమపై కేసులు నమోదు కాగా ఐదు సంవత్సరాల పాటు కోర్టు చుట్టూ తిరిగి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోయినట్లు వివరించారు. న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ల శ్రీనివాసులు, మేడిశెట్టి నరేందర్, కే శంకర్, నీల బిక్షపతి, ఎడ్ల సత్తిరెడ్డి, జెల్ల వెంకటయ్య, జూలుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, చింతల దాస్, శంకర్, ఏ. నరసింహులు, స్వరూప లు రాజాపేట తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మారోజు కుమారస్వామి ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*రాజపేట జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. సోమవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఇతర చోట్ల జాతీయ జెండాలు ఎగరవేయగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఇంద్రకర్ అనిత జెండావిష్కరణ గావించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...రాజపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ ఎగరవేసి మాట్లాడుతూ సోనియా గాంధీ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని సకల జనులు పార్టీలకు అతీతంగా ఉద్యమం వల్లనే ఏ ఒక్కరితో రాష్ట్రం ఆవిర్భవించలేదని తెలంగాణ అమరులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, నమిల కేదార్ గౌడ్, అంకతి రమేష్, రేగు సిద్ధులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్, రమేష్, గొల్లన స్వామి, శంకర్, భద్రప్ప, పులి రాజు, సుధాకర్



గ్రామస్తులు పాల్గొన్నారు.

బిఆరెస్ ఆధ్వర్యంలో....

.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో రాజపేట లో జెండా ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కలను సాకారం చేయడానికి పుట్టిన కారణజన్ముడు, తెలంగాణ గాంధీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. అమరుల త్యాగఫలంతో కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ్మ, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, మాజీ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిళ్ళకుదురు రాజు, సందెల వెంకటేష్,



కూతురు లింగం, చింతల దాసు, బొంగో ని ఉప్పులయ్య, వరుణ్ రమేష్ గౌడ్, గొల్లన రవి, వార్డు సభ్యులు కనకయ్య, ఎర్ర గోకుల చంద్రయ్య, గొల్ల రాజయ్య, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పాముకుంట గ్రామంలో అధ్యక్షుడు ములుగు సోమలింగం అధ్యక్షతన జెండావిష్కరణ చేశారు. ఎంపిటిసి ఎడ్ల నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గుంటి అశోక్, ప్రధాన కార్యదర్శి నీలం నాగేష్, మండల నాయకులు ఎస్కే కరీం, దుబ్బాసి రామచంద్రన్, రంగసాయులు, గుంటి బీరప్ప, గుంటి సత్తయ్య, గుంటి బాలయ్య, గుంటి శ్రీకాంత్, సిద్దుల రాజయ్య, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కట్టంగూరు రాంరెడ్డి, చిగుళ్ల రాజయ్య, కాగల మల్లయ్య, రంగ నరసింహులు, రంగసత్తయ్య, రఘుపతి మోజేష్, చిట్టకూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలవంతంగా ఆవిర్భావ వేడుకలు

*రాజాపేట, జూన్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా నిరక్ష ్యంగా బలవంతంగా రాజపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగాయి. ఎంపీవో గైర్హాజరు, పాత తల్లి తెలంగాణ ఫోటోలతో హడావుడి జండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని మమ అనిపించారు. బాధ్యతాయుతమైన అధికారులు, ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారిని జెండా ఆవిష్కరణ చేసిన చోట నూతన ఫోటోను ఏర్పాటు చేయకపోవడం పట్ల సర్వత్ర విమర్శ ఎదుర్కొంటున్నారు. కాగా పక్కనగల తహసిల్దార్ కార్యాలయం వద్ద నూతన ఆకృతి తల్లి తెలంగాణ ఫోటోను తాత్కాలికంగా ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. సరైన ఆదేశాలు, అవగాహన లేని కారణంగా రాజపేట ఎంపీడీవో కార్యాలయం తో పాటు పలుచోట్ల పాత ఆకృతి తల్లి తెలంగాణ ఫోటోలను ఏర్పాటు చేశారు.

## సాయి మేఘనకు సైకిల్ బహూకరించిన కలెక్టర్



*రాజాపేట జూన్ 2 ప్రభాతవా ర్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గొట్టిపాముల సాయి మేఘన ఎస్ఎస్సి పరీక్షల్లో 582 మార్కులు సాధించి జిల్లా ద్వితీయ ర్యాంకు సాధించగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సైకిల్ బహుకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనమండలి చైర్మన్ కొత్త సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విధుల్లో చేరాలంటూ ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

*రాజాపేట, జూన్ 2 ప్రభాతవా ర్త*

రాజపేట మండల ఏఈఓ ప్రిణీత విధుల్లో చేరాలంటూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 12వ, తేదీన రాజపేట మండలం దూది వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో వ్యాపారస్తులు 216 క్వింటాళ్ల ధాన్యం కుప్పలు నిలువ చేసిన విషయంలో ఆర్డీవో కృష్ణారెడ్డి సూచనల మేరకు ఏఈఓ ప్రిణీత సస్పెండ్ కు గురయ్యారు. గత నెల 15వ, తేదీన దూది వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలోని రైతులు, వివిధ పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ అ కారణంగా ఉత్తమ అవార్డు గ్రహీత ఏఈఓ ప్రిణీతను అకారణంగా సస్పెండ్ చేశారని జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వ్యవసాయ శాఖ ఏవో, ఏడిఏ, రాజపేట తహసిల్దార్ ఇతరుల చొరవతో జరిగిన విచారణలో ఏఈఓ ప్రిణీత పొరపాటు ఏమీ లేదని తేలడంతో తిరిగి విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా మంగళవారం ప్రిణీత విధుల్లో చేరుతుందని తెలిపారు.




## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరారెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ మాలతి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



*తుర్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలను వెంకటేశ్వర్లు స్వీకరించారు. మే 31న ఎంపీడీవో ఝాన్సీ లక్షీ ్మబాయి పదవీ విరమణ చేసినందున ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ ఉత్తర్వుల మేరకు వెంకటేశ్వర్లు ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్, జహంగీర్, ఈసీ యశోద, టి ఏ భాస్కర్, కార్యాలయ సిబ్బంది భాగ్యమ్మ, శ్రీనివాస్, ఇమ్రాన్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు

## వనపర్తి కోర్టు వద్ద జెండా ఆవిష్కరణ చేసిన జడ్జి బండారి శ్రీలత



*రాజాపేట, జూన్ 2 ప్రభాతవా ర్త*

వనపర్తి జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి రాజపేట వాసి అయిన బండారి శ్రీలత సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోర్టు ఎదుట జాతీయ జెండా విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వెంకటేష్ సాయం

*రాజపేట, జూన్ 2 ప్రభాతవార్త*

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన వ స్పరి ఐలయ్య మృతి చెందగా సోమవారం అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన దాత ఇరుగదిండ్ల వెంకటేష్ (యేసు) 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు గ్రామస్తులు ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే

*సూర్యాపేట టౌన్, జూన్ 02, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలను, బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. సాగునీరు, తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, నిరుపేద విద్యార్థినిలకు గురుకులాలను ఏర్పాటు చేసి బడుగు బలహీన సబ్బండ వర్గాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయించి తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ చేశారని గుర్తు చేశారు. నేడు తెలంగాణలో ముఖ్యమంత్రి, మంత్రులు తమ పదవులు కేసీఆర్ ఇచ్చినవేనని గుర్తుంచుకోవాలన్నారు. అమలకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. పదేళ్లపాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలను కంటికి రెప్పల కాపాడుకున్న కేసీఆర్ ను ప్రజలంతా నేడు దేవులాడుతున్నారని అన్నారు. కెసిఆర్ రావాలి వస్తేనే మా బాధలు పోతాయని గట్టి నమ్మకంతో ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణ, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జడ్పిటిసి జిడి బిక్షం, బండారు రాజా,బెల్లం కొండ యాదగిరి, తూడినరసింహారావు ,యుగంధర్,ఇంద్రసేనారెడ్డి లతో పాటు బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సంకినేని వెంకటేశ్వరరావు

*సూర్యాపేట టౌన్, జూన్ 02, ప్రభాతవార్త:.*

.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నరసింహ భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు, జిల్లా నాయకులు రంగరాజు రుక్మారావు,



జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

తొలి దశ, మలిదశ ఉద్యమకారుల త్యాగ ఫలితమే నేటి మన తెలంగాణ అని జిల్లా టిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ కొరకు మలిదశ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో కెసిఆర్ సారథ్యంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ వచ్చాడో, కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సాధించుకొని కెసిఆర్ నాయకత్వంలో పది సంవత్సరాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల



జగదీశ్ రెడ్డి సారథ్యంలో ఎగిసిపడుతున్న తెలంగాణ ఉద్యమం లో ఏంతో మంది ఉద్యమ కారులు పోలీస్ లాఠీ దెబ్బలతో పాటు జైల్ల పాలయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తూడి నరసింహారావు, బెల్లంకొండ యాదగిరి, ఎలుగూరి రమా కిరణ్,రఫీ,విజయ్,శరణ్ తదితరులను సన్మానించారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

*తుంగతుర్తి, జూన్ 2 ప్రభాతవాత్తెలంగాణ*

రాష్ట్ర అవతరణ వేడుకల ను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తిగౌస్ పాషా. తాసిల్దారకార్యాలయంలో ఎమ్మార్వో దయానంద్, పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి ఏ డి ఏ బాలకృష్ణ, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాంబాబు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, సిడిపిఓ కార్యాలయంలో శ్రీజ,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లింగయ్య, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఇ లింగా నాయక్,గ్రంథాలయంలో గ్రంథ పాలకులు రంగారావు,ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ నిర్మల్ కుమార్,పశు వైద్యశాలలో డాక్టర్ రవి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నరసయ్య, బిఆర్ఎస్ కార్యాలయంలో తాటికొండ సీతయ్య, బిజెపి కార్యాలయంలో నాగరాజు ,సిపిఎం పార్టీ కార్యాలయంలో బుర్ర శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఆయా కార్యాలయాల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# జిల్లా పరిషత్ కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట పట్టణంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ సీఈవో అప్పారావు, డిప్యూటీ సీఈవో శిరీష తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సూర్యాపేట టౌన్, జూన్ 02, ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పర్స రాంబాబు ఆవిష్కరించారు,అనంతరం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు ,సిబ్బంది మెప్మా ,పారిశుధ్య సిబ్బందితో, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ లు పెరుమాళ్ళ అన్నపూర్ణ, జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ వైస్ ఛైర్మెన్ పెండెం చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీను,గోగుల రమేష్, గండూరి శంకర్,సుంకరి రమేష్ ,కర్నాటి కిషన్ మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# రైతులుజీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి, జూన్ 2, ప్రభాతవార్త*



సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల బస్తాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలానికి 3 టన్నులు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు.30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏడిఏ బాలకృష్ణ, ఏఈఓ సృజన, సొసైటీ వైస్ చైర్మన్ మొడెం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, మజీద్, బిక్షం రెడ్డి, రామ నరసమ్మ, ఈదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ

చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెలో.. వాడ వాడలో మువ్వొన్నెల జెండాలను ఎగురవేశారు. చౌటుప్పల్ డివిజన్ రెవిన్యూ కార్యాలయంలో ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి మహతి వైష్ణవి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ వీరాబాయిలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్యలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ సందీప్ కుమార్, మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఎ.ఓ ముత్యాల నాగరాజులు జాతీయ పతాకాలను



ఆవిష్కరించారు. అదే విధంగా రాజీవ్ స్మారక భవన్ ముందు, బిజెపి కార్యాలయం ముందు సైతం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

నూతనకల్.. జూన్ 02 ప్రభాతవార్త.



.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి ఆ స్వీట్లు పంపిణీ చేసి అనంతరం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై గోపాల్ రెడ్డి,మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి రాములు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ఆయా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కృష్ణ, చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్నె శ్రీధర్‌రెడ్డి,



బీమగోని మల్లేశం, బీమకండ్ల కిష్టయ్య, చలమందరరాజు, యాదయన, వెంకయ్య, రమేష్, వెంకటేశం, జ్యోతిబస్, లింగస్వామి, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## నేటి నుంచి భూ భారతి రెవిన్యూ సదస్సులు

చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు భూ భారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ వీరాబాయి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ల నాయకత్వంలో రెండు బృందాలుగా ఏర్పడి గ్రామ రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 3వ తేదీన అల్లాపురం, తాళ్లసింగారం గ్రామాల్లో భూ భారతి రెవిన్యూ సదస్సులను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 4వ తేదీన పీపల్‌పహాడ్, ఎస్.లింగోటం, 5వ తేదీన ఖైతాపురం, నేలపట్ల, 6న ఎల్లగిరి, జైకేసారం గ్రామాలు, 9న ధర్మోజిగూడెం, చౌటుప్పల్, 10న తూప్రాన్‌పేట, లింగోజిగూడెం, 11న దండుమల్కాపురం, పంతంగి గ్రామాలు, 12న డి.నాగారం, చిన్నకొండూరు, 13న లక్కారం, 16న తంగడపల్లి గ్రామాల్లో సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నేటి నుండి రెవిన్యూ సదస్సులు

త్రిపురారం. ప్రభాతవార్త:



భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి ( ఆర్ ఓ ఆర్ 2025) చట్టం అమలు లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 నుండి 16 వరకు రెవె న్యూ గ్రామాల వారీగా రెవె న్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. తన ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఈనెల 3న పెద్ద దేవులపల్లి, 4న నర్సకంటి గూడెం,5న బాబాసాయిపేట, 6న కంపాలపల్లి, 9న కామారెడ్డి గూడెం, 10న బృందావనపురం, 11 న దుగేపల్లి, 12న కొణ తా లపల్లి, 13న జి.అన్నారం, 16న కంప సాగర్ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నాయబ్ తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఈనెల 3న అంజనపల్లి, 4న బెజ్జికల్ , 5న బొర్రాయిపాలెం, 6న రాగడప, 9న మాటూరు, 10న త్రిపురారం గ్రామాలలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నదున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్,జి. సంతోష లున్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా,నేటి నుంచి రెవిన్యూ సదస్సులు.

మాడుగులపల్లి, జూన్ 2ప్రభాతవార్త



భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా,, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ఓఆర్ 2025) చట్టం అమలు లో భాగంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 నుండి 16 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్, సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 రెవిన్యూ గ్రామాల పరిధిలో, 3తారీకు న, అభంగా పురం, పాముల పాడు, 4 న గజలా పురం, చిరుమర్తి, 5న పూసల పాడు, భీమన పల్లి, 6 న, దాచారం, ఆగామోత్కూర్, 9న చెరువుపల్లి, కొయ్యలపాడు, 10 న, కుక్కడం, ఇందుగుల, 11న, గండ్రవాని గూడెం, మాడుగులపల్లి 12న తోపుచర్ల, కేశవా పురం, 13 న బొమ్మకల్, కన్నెకల్, 16 న కల్వల పాలెం, గోపాల పురం లలో ,తహసీల్దార్ ఎస్ సురేష్ కుమార్, డిప్యుటీ తహసీల్దార్ కత్తుల సైదులు ల ఆధ్వర్యంలో రెండు రెవెన్యూబృందాలుగా ఏర్పడి, రెవిన్యూ సదస్సులు నిర్వహించేందుకు, అధికారులను నియమించినట్లు,నిర్దేశిత ప్రదేశంలో నిర్దేశిత సమయంలో పలు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారుల నుంచి స్వీకరించనున్నట్లు తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేణుక, నాగయ్య సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ రికార్డు అసిస్టెంట్ లున్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల సభలో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుంచి 9వ తేది వరకు మండలంలోని గ్రామాలలో భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తామని, భూములు ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనిభూములకు సంబంధించిన హక్కుల సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. 3వ తేదీ లో మేళ్లచెరువు, వెంకటరామా పురం, ఎర్రగట్టుతండా, కప్పలకుంటతండా, హేమ్లతండా, జగ్గుతండా, దుబ్బతండా, రాఘాపురం, వెల్లటూరు గ్రామాలకు నిర్వహిస్తామని, 4వ తేది రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాలకు, 5వ తేది వేపలమాదారం గ్రామపంచాయితీ ప్రాంగ ణంలో, 9వ తేది కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కందిబండ, మంగళిలకుంటతండా, నల్లబండగూడెం గ్రామాలకు భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

తుంగతుర్తి . జూన్ 2.ప్రభాతవార్త.

3 నుంచి ఆరవ తేదీ 10వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ దయానందం తెలిపారు సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సు లో భాగంగా ఈనెల 3న కేశవపురం, గానుగ బండ, 4 తేదీన కరివిరాల, కొత్తగూడెం, మానాపురం , యేనెకుంట తండ ,5తేదిన రావులపల్లి ,రావులపల్లి ఎక్స్ రోడ్ తండ,సంగం ,గుడి తండ,6 తేదీన వెలుగు పల్లి ,సింగారం తండ,ఖాసి తండ బండరామారాం, మచ్చ తండ ,సూర్య తండ,9వ తేదీన వెంపటి , తూర్పు గూడెం,దేవుని గుట్ట తండ,రామన్నగూడెం తండ ,గొట్టిపర్తి, బాపని బాయి తండ,10 వ తేదీన తుంగతుర్తి , అన్నారం గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ దాసులు ఉంటాయని తెలిపారు ఈ సమస్యలకు రైతులు సంబంధించిన పత్రాలు ఆధారాలతో హాజరుకావాలని కోరారు

## జీలుగు విత్తనాలు పంపిణీ

నూతనకల్... జూన్ 02 ప్రభాతవార్త..

. సబ్సిడీపై జీలుగు విత్తనాలను పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 కేజీల జీలుగు విత్తనాలు 50 శాతం రాయితీపై 21 57 రూపాయలు చెల్లించాలని జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ తో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి డైరెక్టర్లు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

*సూర్యాపేట టౌన్, జూన్ 02, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని, ప్రాజెక్టుల పేరుతో ఆస్థులను కూడబెట్టిన బడా నేతల ఆస్తులను జాతీయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనం నందు సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బెజవాడ వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 11సంవత్సరాలు అయిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు,యువజనులు ఇలా యావత్ తెలంగాణ ఈ పోరాటంలో కదం కలిపిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల బంద్, ఉద్యోగుల సమ్మెలు ఈ పోరాటాన్ని ఉధృతం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించాయన్నారు. కానీ, ఏ ఆకాంక్షలతో అయితే స్వరాష్ట్రం ఏర్పడిందో, ఆ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి అధికార దుర్వినియోగంకు పాల్పడి లక్షల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ తన జేబులో వేసుకున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కన్నా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్ల నుండి కోట్లాది రూపాయలు గత ప్రభుత్వం దోచుకుందని వారు విమర్శించారు. అందుకే గత ప్రభుత్వం చేసిన అన్ని పనులపై విచారణ జరపాలని, డిమాండ్ చేశారు.అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని,ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, ఎండి పాషా, పెండ్ర కృష్ణ, మల్లికార్జున్, దంతాల పద్మ రేఖ, దేశగాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీ మల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*తిరుమలగిరి జూన్ 2 ప్రభాతవార్త.*

తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో మరియు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు రాష్ట్రం సిద్ధించాలని పలువురు వక్తలు మాట్లాడారు దీంట్లో భాగంగా తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో మరియు తిరుమలగిరి మండలంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మహిళ సమైక్య కార్యాలయంలో ఏపీఎం మధుసూదన్ రావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ బీమ్ సింగ్ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హరిప్రసాద్



మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్ పలువురు జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు రాష్ట్రం ఏర్పాటు అయిందని వారన్నారు ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు మరియు ఉద్యోగస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి భూభారతి రెవెన్యూ సదస్సులు.

*తిరుమలగిరి జూన్ 2 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో నేటి నుండి భూభారతి రెవిన్యూ సదస్సులు ప్రారంభం అవుతున్నాయని మండల తాసిల్దార్ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగును. సమయంలో మండలంలోని రైతులందరూ ఈ సదస్సులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## పోలీస్ కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారము సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.సమాజంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అన్నారు, రాష్ట్ర అభివృద్ధి లో పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. సిబ్బంది అందరూ కర్తవ్య దీక్షతో పని చేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలి అన్నారు.సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సేవలు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, ఏఆర్ డి.ఎస్.పినరసింహ చారి, ఏవో మంజు భార్గవి ,సిసిఎస్ఇన్స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, ఎస్సైలు ఆంజనేయులు, ఏడుకొండలు, యాకూబ్, సైదులు, బాలునాయక్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, గోపి, ఆర్ఎస్ఐ సురేష్, యం.అశోక్, కె.అశోక్, రాజశేఖర్, అన్వర్, ఏఎస్ఐలు, ఏ ఆర్ ఎస్ ఐ లు తదితరు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కులవివక్ష,అంటరానితనాన్నీ రూపు మాపడానికి,సామాజిక న్యాయ సాధన కోసం, భవిష్యత్తు సామాజిక ఉద్యమాల నిర్మాణం కోసం సుశక్తులైన కార్యకర్తలుగా తీర్చిదిద్దడానికి జూలై 12, 13 ,14 తేదీలలో సూర్యాపేటలో మూడు రోజులపాటు జరుగు కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతుల సన్నాహక సమావేశం జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి 11ఏండ్ల పరిపాలన విధానం దళితుల జీవితాన్ని మరింత దుర్భరంలోకి పెట్టేసిందన్నారు. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నామని ప్రధానమంత్రిని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని చెప్పారు. దేశంలో దారిద్రం పెరుగుతుందని, మరోవైపున ఆదాని,అంబానీ ఆస్తులు ఆకాశం ఎత్తుకు పెరుగుతున్నాయని విమర్శించారు. పూలే,అంబేద్కర్ ఆశయాలు కుల సమస్య పరిష్కార మార్గాలు,దోపిడీ మూలాలు, మతోన్మాదం ప్రతిఘటన పద్ధతులు వంటి అనేక అంశాలపై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యకర్తలకు బోధించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 300 మంది కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఈ తరగతుల జయప్రదానికి జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మాల మహానాడు జిల్లా నాయకులు న్యాయవాది ఏడిండ్ల అశోక్ తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.నరసింహారావు కెవిపిఎస్ జిల్లా నాయకులు తక్కెళ్ళపల్లి శ్యామ్, దుర్గారావు,ఇరుగు రమణ, జంగపల్లి శ్రీనివాస్,నందిపాటి శేఖర్,యాతకుల వెంకన్న, పడిశాల నాగరాజు, ములకలపల్లి మహేష్, విఘ్నేశ్వరీ,సైదమ్మ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు

*మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త*



స్థానిక మండల విద్యాకార్యాలయంలో సోమవారం సమభావన సంఘాల మహిళలు టైలరింగ్ చేసిన 1317 జతల ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డికి అప్పగించారు. తదుపరి వెంటనే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తులను అప్పగించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మొదటి విడత ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులకు అందజేశామని, పాఠశాలలు ప్రారంభమైన తొలిరోజున విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్,పొనగండ్ల నారపురెడ్డి,ఆకుల కోటేశ్వరరావు,నర్సింహారావు,నాయిని నాగేశ్వరరావుతోపాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలంతా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జాతీయ పతాకమును మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలంతా ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని, గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలని, నిరుపేద కుటుంబాలన్నీ అభివృద్ధి చెందాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్నూకల రాజేందర్రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ, మండల మహిళ సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు కొడారి సైదమ్మ, పోలీస్స్టేషన్లో ఎస్ఐ పరమేష్, మండల విద్యాకార్యాలయంలో ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్లో రచ్చ వెంకటేశ్వరరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, మేళ్లచెరువు గ్రామపంచాయితీలో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, వెంకటరామాపురంలో ఆకాశపు పవన్కుమార్, ఎర్రగట్టుతండాలో షేక్ మౌసిన్, వేపలమాదారంలో పందిళ్లపల్లి గురవారెడ్డి, హేమ్లతండాలో, వెల్లటూరులో కనిశెట్టి నాగేంద్రబాబు,కప్పలకుంటతండాలో కొత్త ఉపేందర్, కందిబండలో చలికంటి నరేష్,షేక్ రశీద్, నల్లబండగూడెంలో బండి రామకృష్ణ, మంగలికుంటతండాలో బాణోతు సునిత, రేవూరులో కాంపాటి వెంకటేశ్వర్లు, రామాపురంలో దొంతగాని శా ్యంకుమార్, యతిరాజపురంతండాలో గోరుగంటి దీప్తి, రామాంజనేయతండాలో చక్కెర రాజశేఖర్రెడ్డి, స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెంకటరెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని 14 గ్రామపంచాయితీలలో, 26 పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ,మహ్మద్ అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ అబ్దుల్ రహమాన్,చక్రవర్తి,కన్నెకంటి శైలజ,రాంశెట్టి శ్రీనివాస్తోపాటు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు,సమభావన సంఘాల మహిళలు,స్థానిక ప్రజలు,విద్యార్దులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివలింగమునకు ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువం ్దనశర్మ,శివద ్నుంజయశర్మ,కూన్రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సుదర్శన జ్వాలార్చన ఉత్సవం




మేళ్లచెరువు జూన్ 2 ప్రభాతవార్త







మండలంలోని కందిబండలో సోవ ఎవారం శ్రీభూనీళ సమేత శ్రీచె న్నకేశవస్వామివారి నూతన దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా సుదర్శన జ్వాలార్చ న ఉత్సవం, అగ్నిమథనం, విశేష హోమములు, పంచగవ్యాదివాసం, అష్ట కలశస్నపన, వేదపారాయణములు, పంచగవ్యారాధన, వాస్తుహోమములు, అక్షిమోచనహోమం, అంగహోమం, అగ్నిమధనము, శాంతికుంభాసాధన, కుంభస్థాపన, స్నపన తిరుమంజనం, నవగ్రహ ఆరాధన, గ్రామోత్సవములు అత్యంత ఘనంగా జరి గాయి. నాభిశిల, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా జప అనుష్టానములు, మంటపారాధనలు, మూలమంత్ర హోమములు, గౌడిదిగ్భంధన, గ్రామోత్సవము లు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో వేదపండితులు కొంకపాక సుబ్రహ్మణ్యశర్మ, బొర్రా వాసుదేవ ాచార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివా సాచార్యులు, కేశవాచార్యులు, నరి ్సింహాచార్యులు, గాయం గోపిరెడ్డి, పొనగండ్ల చినవీరారెడ్డి, బూదాటి వెంకటరెడ్డి, పత్తిపాటి నాగిరెడ్డి, పొనగండ్ల మహేం ద్రరెడ్డి, పత్తిపాటి చి నవీరారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీచెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు, నాభిశిల, బొ డ్రాయి ప్రతిష్ట కమిటి కెసిడిఎస్ కమిటి సభ్యులు, దాతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 2 ప్రభాతవార్త







గత పాలకుల కాలంలో అస్తవ్యస్తమైన వ్యవస్థలతో గాడి తప్పిన అభివృద్ధిని తాను ప్రత్యేక చొరవతో అందరి సహకారంతో కొనసాగించడంలో రాజకీయాలకతీతంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవ సందర్భంగాసోమవారం అయన పార్టీ నాయకులతో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించివారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పలు ప్రభుత్వశాఖల అధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంనుండి కళాభారతి వరకు జాతీయ జెండాలు, బోనాలు బతుకమ్మలతో నిర్వహించిన భారీ ర్యాలీని అయనతో పాటు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌తో కలిసి ప్రారంభించారు. కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండానుఅవిష్కరించిన అనంతరం అయన మాట్లాడుతూ పాలకుల అవినీతి వైకల్యాలతో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. దీనిపైపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అయన గతంలో జరిగిన అవినీతిని వెలుగులోకి తీసుకరావడంతో కొందరు జీర్ణించుకోలేకసామాజిక మాద్యమాలకెక్కి విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఈశ్వరబంధం కార్యక్రమాన్ని నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో మల్టీపర్పస్ వర్కర్లకు బిఎల్అర్ బ్రదర్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో అరోగ్య, జీవిత భీమాచేయిస్తామని హామీ అమలులో భాగంగా అందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోచెత్త సేకరణకు నూతనంగా మంజూరైన 12 టాటా ఏసి వాహనాలను, 6 ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, సిఐలు మోతీరామ్, సోమనర్సయ్య, పిఎన్‌డి ప్రసాద్, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసూఫ్, మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, పొదిల శ్రీనివాస్, చిలుకూరి బాలు, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, జానీపాషా, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, ఎంఎ అలీమ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, పుటపాకల శ్రీనివాస్‌యాదవ్, వెంకన్నయాదవ్, కోడిరెక్క ఇంద్రకుమార్, శరత్‌కుమార్, ఎఇలు రవీందర్‌రెడ్డి, అమర్‌సింగ్‌నాయక్, రెవిన్యూ అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, మెప్మా టిఎ బక్కయ్య, వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో భారీ..మిర్యాలగూడ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం సారాయి మానండి-సంసారం చక్క దిద్దుకోండి, గుడుంబా త్రాగితే అదోగతి-మానితే పురోగతి అనే నినాదంతో ఎమ్మెల్యే బిఎల్అర్ అధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు రాఘవేందర్, ఎల్.లావణ్య, ఫర్వీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హస్త కళాకారులను ప్రోత్సహించాలి

### ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

భువనగిరి, జూన్ 2 ప్రభాతవార్త : సందర్శకులు శిల్పారామం ను సందర్శించి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లోని మినీ శిల్పారామం ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చదనం గా ఉన్న శిల్పారామం ను చూసి ముఖ్య అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. చేనేత హస్త కళాకారులకి యాదగిరిగుట్టలో ఒక వేదిక దొరకడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. గుట్టకు వచ్చే సందర్శకులు శిల్పారామం ను కూడా సందర్శించి చేనేత హస్తకలకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం బోటింగ్ ను తిలకించారు.





## దేశ భవిష్యత్తు కోసం అలుపెరుగని పోరాట ఫలితమే తెలంగాణ ఆవిర్భావం



**రాజపేట జూన్ 2 ప్రభాతవార్త**

దేశ భవిష్యత్తు కోసం అలుపెరగని పోరాటాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ అన్నారు. సోమవారం నమిల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భరత్ కుమార్ మాట్లాడుతూ అలుపెరుగని పోరాటాల ఫలితం ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వేలాదిమంది ప్రాణత్యాగాల ఫలితంగా ప్రజల కలల సహకారం జరిగిందని,తమ సంస్కృతిని పునర్జీవం చేసింది.అస్తిత్వ ఆత్మగౌరవం స్వయం పాలనకోసం జరిగిన అలుపెరుగని పోరాటాల గుర్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమన్నారు మిలియన్ మార్చ్ సాగరహారం చలో అసెంబ్లీ పోరాట ఫలితమే పది జిల్లాల తెలంగాణ. బంగారు తెలంగాణ సాధిసాధించామన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగలు బతుకమ్మబోనాలు కవులు కళాకారులు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రజల ఆత్మగౌరవం ప్రజల ధృఢ సంకల్పం విజయ ప్రతీకలుగా తెలంగాణ ఏర్పడిందనిఅన్నారు. పండగ వాతావరణం లో ప్రాథమిక పాఠశాలలో జండా వందనం కార్యక్రమం సంస్కృతి కార్యక్రమాలు మిఠాయి పంపకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. మమత, మన్నే భార్గవి, శ్రీను, నమిల సెక్రెటరీ, పాఠశాల చైర్మన్ గుజ్జలక్ష్మి పాల్గొని ప్రసంగించారు.

## ఉద్యమకారులకు 5 వేల పింఛన్ అందించాలి



**గరిడేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు నెలకు 5 వేల రూపాయల పింఛన్ అందించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గరిడేపల్లి లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ జేఏసీ బాధ్యులకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి జరగలేదని అన్నారు. ఉద్యమకారులకు పింఛన్ తో పాటు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి ఈనాటి వరకు నయా పైసా కూడా దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలో అనేక ఆటుపోట్లకు తట్టుకొని అవమానాలను భరిస్తూ ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎంతో మంది పాల్గొన్నారనీ ఆయన గుర్తు చేశారు. ఉద్యమంలో పాల్గొన్న అందరికీ కనిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాస్తవంగా మలిదశ ఉద్యమంలో పాల్గొని అర్హత ఉన్నవారికి మాత్రమే ఇల్లు ఇచ్చే విధంగా ఒక ప్రత్యేకమైన స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు తోపాటు నెలకు 5 వేల రూపాయల పింఛన్ ను, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భరోసా, బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. మలిదశ ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ నూతన రాష్ట్ర ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాటు అధికారం అనుభవించిన వి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం ఉద్యమకారులను చిన్నచూపు చూసిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై మలిదశ ఉద్యమకారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు అడియాశలు కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులపైన, రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఉందని ఆయన గుర్తు చేశారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు, రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ, నరేంద్ర మోడీ కుటుంబ సభ్యులు ఎవరు ఆత్మబలిదానం చేసుకోలేదని, 1400 మంది యువ కిశోరాలు ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ నూతన తెలంగాణలో అధికారం అనుభవిస్తున్న వారు ఆత్మ బలిదానమైన కుటుంబాల బాగోగులు చూసుకోవలసిన బాధ్యత అధికార ప్రభుత్వం పై ఉందన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి,జూన్ 2, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో,వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బండ కవితా రెడ్డి,మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చలికంటి నరేష్,మండల విద్యా వనరుల కేంద్రం నందు విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్,మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు వీర కుమారి,రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ,ఆయా గ్రామ పంచాయితీలలో పంచాయితీల స్పెషల్ ఆఫీసర్లు,ముఖ్య అతిథులుగా పాల్గొని సంబంధిత కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద సంబంధిత పార్టీ నాయకులు పార్టీ జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సరోజ,మండల పంచాయతీ అధికారి మొహమ్మద్ ఇబ్రహీం,సీనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్,ఏపీవో సురేష్, ఏపిఎం శ్రీనివాస్, మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఆర్ఐ లు ప్రవీణ్,రాంబాబు, కార్యాలయాల సిబ్బంది వివిధ పార్టీల నాయకులు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, వీరం రెడ్డి శంబిరెడ్డి గుగులోతు హేమ్లా నాయక్, సిపిఐ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. జూన్ 02 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది,



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మోటకొండూర్ , జూన్ 2 ప్రభాతవార్త**

నేటి నుంచి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం నేటి నుండి 10వ తేదీ వరకు మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు. ఆమె తెలిపారు 3న చందపల్లి , దిలావర్పూర్ 4న దుర్శిగానిపల్లి, ఇక్కుర్తి, 5న,అమ్మనబోలు, మాటూరు, 6న చామాపూర్, వర్టూరు, 9న చాడ ,తేర్యాల,10న మోటకొండూర్, గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ రెవెన్యూ పరిష్కరించుకోవడానికి తెలిపారు సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి



**తుర్కపల్లి, జూన్ 2 ప్రభాతవార్త**

ప్రభుత్వం బడులను బలోపేతం చేయాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ మాసపత్రిక ప్రధాన సంపాదకులు బల్ల ఉపేందర్రావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మండల అధ్యక్షుడు బాశెట్టి విష్ణు అధ్యక్షతన డీఎస్సీ 20 24 లో నూతనంగా మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టార్లను అందజేశారు .సర్వీస్ రిజిస్టర్ లను మల్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు ఈగ శ్రీనివాస్ ఆర్థిక సౌజన్యంతో అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విజయవంతం చేసి విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ను ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్, జిల్లా గౌరవాధ్యక్షుడు కంచర కుంట్ల వీరారెడ్డి, తుర్కపల్లి ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, సంకేపల్లి సంపత్ రెడ్డి, కాటబత్తిని అంబదాస్, పలుగుల సతీష్ కుమార్, మల్లేశం, నర్సింహారావు, విశ్వేశ్వరరావు, నరసింహస్వామి, బూడేటి వేణు మల్లం చంద్రమోళి, వెంకటలక్ష్మి, మీనాదేవి, చంద్రకళ, కోటేశ్వరి పాల్గొన్నారు

## శిల్పారామం లో నృత్యం చేసి అందరి ప్రశంసలు పొందిన సామల రేణుశ్రీ



**రాజాపేట, జూన్ 2 ప్రభాతవార్త**

రాజపేట మండలం వాసులు సామల సురేష్వాణి ల కుమార్తె చిరంజీవి సామల రేణుశ్రీ సోమవారం సాయంత్రం హైదరాబాదు హైటెక్ సిటీ లో తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా శిల్పారామం లో పేరిణి నృత్యం నిర్వహించినారు. ఈ నృత్య ప్రదర్శనలో చిన్నారి రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది అలరించింది. ఈ సందర్భంగా రేణుశ్రీ పలువురు ప్రముఖులు అభినందించినారుఈ కార్యక్రమంలో మాస్టర్ పేరుమాండ్ల సంతోష్ కుమార్. రేణుశ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి లు, ఎస్ శ్రీమన్నారాయణ వై ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ కి పలువురు ప్రముఖులు స్నేహితులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని పలువురు తెలంగాణ మలిదశ ఉద్యమకారులుడిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాచౌక్ వద్ద బిఆర్ఎస్ నాయకుడు ములకలపల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయజెండాను, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సిఎం కెసిఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు తిరిగి కెసిఆర్‌ను సిఎంను చేయాలని ఆశతో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు చిలకరాజు అజయ్‌కుమార్, దొడ్డా నరిసింహారావు, నగేష్ రాథోడ్, యలమందయ్య, పచ్చిపాల ఉపేందర్, ములకపల్లి రాంబాబు, కోల శ్రీనివాస్‌గౌడ్, దుగ్గి రామయ్య, సాంబయ్య, నాగరాజు, శీలం వెంకీ, భాస్కర్‌రెడ్డి, ఎస్‌కె. రఫీ, చాంద్ తదితరులు

# ఉద్యోగ విరమణ జీవితంలో ఓ ఘట్టం

*చిట్యాల రూరల్, జూన్ 01, ప్రభాతవార్త*

:ఉద్యోగరీత్యా వివిధ రకాల సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది జీవితంలో ఓ ఘట్టమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న





మారుపాకల అంజయ్య ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన సభ ఆయన స్వగ్రామమైన గుండ్రాంపల్లిలోని జెఎస్ కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అంజయ్య దంపతులకు అధికారులు, ఉద్యోగులు, నాయకులు, ప్రజలు , బంధువులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 43 ఏళ్ల సుదీర్ఘ కాలంగా పనిచేసిన ఆయన విధినిర్వహణలో ఆటుపోట్లు ఎదుర్కొని ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిర్ణీత కాలంలో పదవి విరమణ అనేది తప్పనిసరి అని, ఉద్యోగులు వారు నిర్వర్తించే ఉద్యోగానికి మాత్రమే పదవి విరమణ అని సేవా కార్యక్రమాలకు కాదని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తాను విధుల్లో చేరే సమయం పదవి విరమణ తేదీని నిర్ణయించబడుతుందని తాను నిర్వర్తించే విధి నిర్వహణ అంకితభావం జీవితాంతం తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి అన్నారు. పదవీ విరమణ అనంతరం సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఉద్యోగమిత్ర) ఆధ్వర్యంలో అంజయ్య దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు బండ గిరిజ అంజయ్య, కొయగూర నర్సింహ, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, ఉద్యోగ మిత్ర సభ్యులు పంతంగి వెంకటేశం, గరిషె అంజయ్య, అన్నెబోయిన రమేష్, వీరమల్ల శ్రీనివాస్, బొడిగె యాదయ్య, మహమ్మద్ యూసఫ్, గోపగోని శ్రీనివాస్, గోపగోని శెట్టి, దుబ్బ శివలింగం



నాయకులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బొడిగె సైదులు, బొడిగె రవీందర్, నర్సింగ్ వెంకటేశం, భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, బత్తుల నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, దుబ్బ కుమారస్వామి, బొడిగె అంజయ్య, ఆకుల శ్రీను, యాకారి లింగస్వామి, గంగాపురం సత్యనారాయణ, రాఘవాచారి, నమ్ముల స్వామి, వివిధ గ్రామాల ప్రజలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*చిట్యాల రూరల్, జూన్ 02, ప్రభాతవార్త :*

చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు పార్టీ కార్యాలయాల్లోనూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ, పీఏసీఎస్ కార్యాలయాలు, రైతు వేదికలు, వివిధ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేసి, జాతీయగీతంతో పాటు, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, పీఏసీఎస్



కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, చిన్నకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్, పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లుకెంధర్ రెడ్డి, పిట్టంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్, ఎలికట్టె కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండాను వందనం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను



స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సింగిల్విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సీఈవోలు, ఏఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆర్డీవో వి.శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో లావణ్య, మున్సిపాల్టీ కార్యాలయంలో కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, విద్యుత్ డీఈ కార్యాలయంలో డీఈ వెంకటకృష్ణయ్య, ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో సైదానాయక్, సిఐ కార్యాలయంలో సిఐ జి.చరమందరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జానపాటి కృష్ణయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సోమపంగు రామారావుతోపాటు పలు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలు, పోరాటాలను, అమరుల త్యాగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు ఎస్‌కె. మనూర్ అలీ, సైదా, వల్లపుదాసు కృష్ణగౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



*చిట్యాల రూరల్, జూన్ 02, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి శంకరయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులు ఆగ్రామంలోని మృతుడి నివాసంలో నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. శంకరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి వెంకట్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, మారగోని యాదయ్య, దేశబోయిన మల్లేష్, కర్నాటి మల్లారెడ్డి, మేడి మల్లేష్, చింతకింది వెంకటేష్, చిర్రగోని నర్సింహా, మామిడి శ్రీరాములు, మేడి స్వామి, మంకాల నరేందర్, నాతి స్వామి, మేడి రాజు, పంది భాస్కర్, మేడి మహేష్, మేడి శ్రీకాంత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురువును సన్మానించిన పూర్వ విద్యార్థులు



*కొండమల్లేపల్లి, 2జూన్. ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, జడ్జీలు, ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు పులిజాల వెంకట రమణ చంద్రకళను పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మెమొంటోను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అవకాశం ఒక్క ఉపాధ్యాయుని చేతుల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోల్‌ముంతల్‌పహాడ్ మాజీ సర్పంచ్ మాడ్గుల యాదగిరి, మాజీ జెడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, వస్కుల శ్రీనయ్య, డాక్టర్ రవీంద్ర, నల్ల నరసింహ, నరేందర్, పిడి జ్యోతి, నర్సింహ, యాదగిరి, మల్లేష్, రాంబాబు, శ్రీను, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

**ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన.**

**.ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్..**

*డిండి, జూన్ 2, (ప్రభాతవార్త)*

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం డిండి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత తవక్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని





సందర్శించి పరిశీలించారు. వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు చూడాలని, ధాన్యాన్ని వెనువెంటనే లిఫ్టింగ్ చేయాలని నిర్వాహకులు సూచించారు. అనంతరం డిండి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు కొనుగోలను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లిఫ్టింగ్ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిండి



మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్ ని పరిశీలించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విధులకు గైరాజరైతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట



ఆర్డీవో రమణారెడ్డి, డిఈఓ బిక్షపతి, డిటిసిఎస్ సివిల్ సప్లై శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో ఎస్సీ వెంకన్న, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంఈఓ గోపియా నాయక్, ఏఈఓ పరమేశ్వరి సీఈఓ బాల్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమర్తిలో కన్నుల పండుగగా గంగ దేవమ్మ పండగ



కట్టంగూర్, జూన్ 2, (ప్రభాతవార్త)

మండలంలోని కురుమర్తి గ్రామంలో సోమవారం గంగదేవి పండుగను కన్నుల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహా, మాజీ లీశిశి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కురుమర్తి మాజీ సర్పంచ్ బూరుగు శ్రీను. మాజీ ఎంపీటీసీ దార బిక్షం, పందెనపల్లి మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ నాయకులు, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గట్టిగట్ల సత్తయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, కొంపెల్లి యాదయ్య గౌడ్, కొంపెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆలయ పూజల్లో పాల్గొన్న దైద రవీందర్

*కట్టంగూర్, జూన్ 2, (ప్రభాతవార్త)*



కట్టంగూర్ మండల కేంద్రం శ్రీ సాయిమణికంఠ దేవస్థానం 15 వ వార్షికోత్సవ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకొని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీషిర్డీ సాయినాథుడి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, ఆలయ పూజారులు కొట్టూరు సత్యనారాయణ శర్మ, పూల గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ గాదగోని వెంకన్న గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పోగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

*కట్టంగూర్, జూన్ 2, (ప్రభాతవార్త)*

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సాయి మణికంఠ దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి అన్ని విధాలుగా



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఆలయ కమిటీ చైర్మన్ గాదగోని వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నరసింహ గౌడ్, రెడ్డిపల్లి



వీరస్వామి, గోశిక అంజన్ కుమార్ పోగుల చంద్రయ్యగౌడ్, బుచ్చాల వెంకన్న, ఆలయ పూజారులు కొటూరు సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు గుడిపాటి శివప్రసాద్, పోగుల నరసింహ, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణను అగ్ర స్థానంలో నిలిపేలా రైజింగ్

**-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**-ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

దేశంలోనే తెలంగాణను అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా తన సందేశాన్ని తెలియజేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమా చేశామని తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద జిల్లాలో మహిళా సంఘాలచే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని, 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి జిల్లాలో 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమా చేశామని తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 3556 ఎకరాలకు 10 వేల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ.812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో



గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. చందపల్లి!!రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించామని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామన్నారు.

## సిసి రోడ్డు పనులను పూర్తి చేయిస్తున్న నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని 7 వ, 8 వ వార్డుల్లో గత ప్రభుత్వం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి వదిలిపెట్టగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను తిరిగి ప్రారంభించారు. పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయడం పట్ల మాజి వార్డు సభ్యులు, వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్ , నార్కట్పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్ ,మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, ఇట్టబోయిన మహేష్ యాదవ్ , మేడబోయిన రాంబాబు యాదవ్, బోడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

తమ గురుస్వామి హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో నిత్యం నిరుపేదలకు అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సంస్థ సహకారంతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అ ఖిలభారత అయ్యప్ప సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన తమ గురుస్వామి పుట్టినరోజును పురస్కరించుకుని అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు గురుస్వామి గుండు నర్సింహ్మా.కార్యక్రమంలో సత్తయ్య ,రమేష్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## మారయ్య మృతి పట్ల సంతాపం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

పట్టణానికి చెందిన చేపూరి మారయ్య సోమవారం అకాల మరణం చెందారు.మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన మృతదేహానికిపూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట కొమ్మనబోయిన రాజు ,తిరుగుడు రవి యాదవ్, తెలుసూరి నరసింహ ,బయన్న ,వీసం బాలరాజు, రవి తదితరులు ఉన్నారు.

## సైదమ్మ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

ఐతరాజు యాదయ్య చెల్లెలు చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన దూదిగామ సైదమ్మ అకాల మరణం చెందారు.సోమవారం నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆమె దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొమ్మనబోయిన రాజు, తెలుసూరి నరసింహ ,తిరువూరు రవి ,చికెన్ యాదయ్య ,యాదగిరి, ఐతరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించిన పూర్వ విద్యార్థులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

నార్కెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1985 -86 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సభకారం అందించడానికి ముందుకు వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాములు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలలో కొరవడిన వసతులను తెలుసుకుని ముందుకు వచ్చి రెండు గదుల రేకుల నిర్మాణం కోసం 25000 రూపాయలు అందజేశారని తెలిపారు.మన ఊరు మన బడి అన్న నినాదాన్ని నిజం చేస్తూ మన ఊరిలో ఉన్న మన బడిని బాగు చేయడానికి వీరిని ఆదర్శంగా తీసుకుని పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు రావాలని కోరారు.విరాళం అందించన వారిలో స్థానిక మెడికల్ ప్రాక్టీషనర్ పాల్వాయి ప్రసాద్, పుల్లెంల ముత్తయ్య ,ఎండి.అజీజ్, యాదగిరి, వెంకన్న,బండారు శ్రవణ్ కుమార్ , రషీద్ తదితరులు ఉన్నారు.వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

## మారయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన చేపూరి మారయ్య అకాల మరణం చెందినారు. తాజా మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ స్థానిక నాయకులతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారి వెంట బోడ శంకర్, పెరుమాళ్ళ రవి,హేమంత్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2





రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారం నార్కట్పల్లి పట్టణంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్టంగూర్ మండలంలోని పానగుళ్లకి చెందిన చెరుకు మహేష్ (24), ద్విచక్రవాహనంపై ఒక్కడే నార్కట్పల్లికి కూరగాయలను తీసుకొవడం కోసం వచ్చాడు. ఈ క్రమంలో స్వగ్రామనికి తిరిగి వెళ్తుండంగా ఎదురుగా మరొక ద్విచక్రవాహనం వచ్చి ఢీకొట్టడంతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన స్థలీకి పోలీసులు చేరుకొని శవపరీక్ష నిమిత్తం నల్గొండ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.స్థానిక ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థల పరిశీలన



కొండమల్లేపల్లి,2జూన్.ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్‌కు దేవరకొండ నియోజవర్గంలో నిర్మించనున్న స్కూల్‌కు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థల పరిశీలన చేశారు.కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామపరిధిలోని 202 సర్వేనెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో ఎన్.రమణారెడ్డి,తహసీల్దార్ నరేందర్,ఎంఆర్ఐ శ్రీనివాస్,తదితర అధికారులు ఉన్నారు.

## లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన గంజి కేశవులు సతీమణి లక్ష్మమ్మ అకాల మరణం చెందారు.సోమవారం ఎంపిటిసిల ఫోరం మాజి జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ,నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్కె.సమ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సతీష్ , జిల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కేశవులుకు సంతాపం తెలిపిన దూదిమెట్ల



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 2

పట్టణానికి చెందిన గంజి కేశవులు భార్య లక్ష్మమ్మ అకాల మరణం చెందగా మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య సోమవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కేశవులు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట ఆరెకట్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆమడ దూరంలో రాజపేట తండా గిరిజనవాసులు

## తెలంగాణ ఆవిర్భవాన్ని పురస్కరించుకొని....

*మర్రిగూడ,2జూన్.ప్రభాతవార్త:*

స్వాతంత్ర్యం వచ్చి 7 పదులు దాటినప్పటికీ గిరిజన తండాలకు అభివృద్ధిలో విముక్తికాలవకపోగా,తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో రాజపేటతండావాసులు బిక్కుబిక్కుమనడం అధికారులకు,ప్రజా ప్రతినిధులకు చంపపెట్టుగా మారిందనడంలో సందేహంలేదు.మర్రిగూడ మండల కేంద్రానికి కనీసం 6మీటర్ల దూరంలో




ఉన్న రాజపేటతండా గ్రామపంచాయతీ ఏర్పడి అప్పటినుండి గ్రామంలో కనీస అవసరాలను నోచుకోలేని దుస్థితి ఏర్పడిందనడంలో సందేహం లేదు.ముఖ్యంగా గ్రామంలో 2011జనభా



ప్రకారం 885 ఓటర్లు 300పైగా కుటుంబాలు ఉన్నాయి.అయితే ఇప్పటికీ గ్రామంలో రేషన్ షాపు ఆ గ్రామానికి ప్రత్యేకంగా లేకపోవడం విడ్డూరంగా మారింది.అంతేకాకుండా అన్ని గ్రామాలలో స్మశానవాటిక ఉన్నప్పటికీ ఈ రాజపేటతండాలో మాత్రం ఇప్పటికీ కొన్ని సంవత్సరాలు గడిసినప్పటికీ స్మశానవాటిక వాడుకలో వివాస్పదంగా మారడం మరో వింతగా మారింది.గతంలో అదేగ్రామంలో ప్రభుత్వ పోలీస్ ఉద్యోగి మృతినొందితే ఆ గ్రామంలో దహనం చేయడానికి అధికారుల నిర్లక్ష్యం,ప్రజల అసంతృప్తివల్ల సొంతూరు పొమ్మంది,పవొరుగూరు రమ్మంది అన్న సామెతగా మర్రిగూడ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆ పోలీస్ ప్రభుత్వ ఉద్యోగిని దహనం చేసిన సంఘటనలు మండల ప్రజలకు విధితమే.రాజపేటతండా గ్రామపంచాయతీలో ఇప్పటికీ పూర్తిస్థాయిలో సిసిరోడ్ల నిర్మాణం,తాగునీటి సమస్య ,రేషన్‌షాపు లేకపోవడం వంటి మౌలిక వసుతలతో ఇక్కడి ప్రజలు



కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల సన్నబియ్యం అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేషన్‌షాపులకు వెళ్లాలంటే ఈ రాజపేటతండా ప్రజలు 2నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న వట్టిపల్లి లేదా మర్రిగూడ గ్రామాలకు పాదాచారులుగా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.చంద్రమండలంపై కాలుమోపుతున్న ఈ తరుణంలోనైతం రాజపేటతండా గిరిజనవాసులకు అభివృద్ధి ఆమడదూరంలో ఉండటంపై ప్రభుత్వ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కంటిచూపు మేరలో కనిపిస్తుంది.ఇకనైనా జిల్లా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి రాజపేటతండా గిరిజనవాసులకు అద్దె భవనంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని,అదేవిదంగా అంగన్వాడీ భవనాలను పక్కా భవనాలు నిర్మించి కనీస వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆ గ్రామ గిరిజన తండావాసులు ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారులను కోరకుంటున్నారు.

---

# 7,8,9 తేదీలలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కరమహేశ్వర స్వామి బోనాలు



*మర్రిగూడ,2జూన్.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కరమహేశ్వర స్వామి బోనాలు ఈ నెల 7,8,9 తేదీలలో నిర్వహించబడతాయని సోమవారం ఆ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థలదాత,మాజీ సర్పంచ్,నాటి టిడిపి మండల అధ్యక్షులు కాకులవరం భూపాల్‌రెడ్డికి సోమవారం కరపత్రాన్ని అందజేశాసి ఆహ్వానించారు.7న ఆలయం ముందు పూజలు,8న హోమాలు,యజ్ఞాలు,9న స్వామివారికి బోనాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఇందులోభాగంగా గౌడసంఘం ఆహ్వానం మేరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అన్నదానం,స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,విజయవంతం చేయాలని ఎరుగండ్లపల్లి గ్రామ గౌడసంఘం సభ్యులు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*మర్రిగూడ,2జూన్.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉధ్యమ ఆవిష్కరణను పురస్కరించుకొని గ్రామాలలో,మండల కేంద్రంలో,ప్రభుత్వ,ప్రైవేట్ స్వచ్ఛంధ కార్యాలయాల్లో జాతీయ జెండాను సోమవారం ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ ఏర్పాటు కోసమే ఉధ్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకొని పలువురు నాయకులు,కార్యకర్తలు ,అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల తహసీల్దార్ కార్యాలయంలో పోలీసుల కవాతు సమక్షంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో సిఐ డి.రాజు,ఎం.కృష్ణారెడ్డి,ఎంపిడివో జిసి మున్నయ్య,ట్రాన్స్‌కో వంశి,మండలంలోని ఆయా గ్రామపంచాతీల కార్యదర్శులు,జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



*చండూరు,2జూన్.ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చండూరు వ్యవసాయ మార్కెటన కమిటీ కార్యాలయంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ దోటి నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,తలారి నరసింహ,నలపరాజు రామలింగయ్య, కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఆస్తులన్నీ కేసీఆర్ కుటుంబానివి

## అప్పులు రాష్ట్ర ప్రజలవి...: ఎమ్మెల్యే రాగమాయి



*తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త*

అబద్ధపు హామీలతో విద్యార్థుల ఆత్మబలిదానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పది సంవత్సరాల్లో ఆస్తులన్నీ కుటుంబాలకు సమకూర్చి అప్పులను రాష్ట్ర ప్రజలపై భారం మోపారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ధ్వజమెత్తారు. మండల పరిధిలోని బిల్లుపాడు



గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ శంకుస్థానన చేసిన అనంతరం పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి పూజలు చేసిన అనంతరం కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలంగాణ ఇస్తే దళితులకు మూడెకరాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పేదలకు నివాస గృహాలు కల్పిస్తామని తద్వారా బీఆర్ఎస్ పార్టీను కూడా కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని సోనియాకు హామి ఇచ్చి, తెలంగాణలో పది సంవత్సరాలు దొరల పాలన చేసి రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చూపించారని ఆరోపించారు. రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక అప్పులున్నా అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకువచ్చి దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకం అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తే పథకాలు మంజూరవుతాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించగా పాఠశాలకు మంజూరైన దుస్తులను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్సై ఎన్. వెంకట కృష్ణ, దుండేటి వీరారెడ్డి, పాల్గొన్నారు.,

---

# మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన



*తల్లాడ, జూన్ 2 ప్రభాతవార్త*

తల్లాఅన్నారుగూడెం గోపాలపేట గ్రామలోఇటీవల వివాహ శుభకార్యాలు జరుపుకున్న రాచబంటి రాజకుమార్ దంపతులను ఆశీర్వదించి,వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు గోపాలపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల అంతోని కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను కలసి ఆశీర్వదించినారు. అదేవిధంగారిటైర్డ్ టీచర్ నున్నా జానకి రామయ్య ను పరామర్శించారరు. అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య దశదిన కార్యక్రమంకు ఆయన హాజరై కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాలు మారెళ్ళ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాళులు



*తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త*

ఇటీవల ఓ దినపత్రికలో పనిచేస్తున్న దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి మృతి చెందగా సోమవారం దశదిన కర్మ కావడంతో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, మాళోతు రాందాస్ నాయక్‌లు శోభారాణి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శోభారాణి మరణానికి గల కారణాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్లో ఫిల్టర్ వాటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జూన్ 2 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులకు మరియు హమాలులకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరుల గురించి చల్లని తాగునీరు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు తాగునీరు కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమవారం నాడు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసమే పనిచేస్తున్న ప్రభుత్వం అంటే కాంగ్రెస్ అని ఆయన అన్నారు అలాంటి పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా ఉండాలని ఆయన చెప్పారు మార్కెట్కు వచ్చిన రైతులకు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని చల్లని ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు ఈ ప్యూరిఫైయర్ వాటర్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పి ఏ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మార్కెట్ కార్యదర్శి సురేష్ డైరెక్టర్లు పాపాక సోమేశ్ వేణు రావు సైదులు ఆఫీస్ సూపర్వైజర్ అనిల్ మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అవిర్భావ దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారంమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బారాస నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్రావు అధ్వర్యంలోస్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణతల్లి, అచార్య జయశంకర్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను , బారాస జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసిమాట్లాడుతూ ఎందరో అమరుల బలిదానం, సబ్బండ వర్గాల ఉద్యమ స్ఫూర్తి, తెలంగాణ ప్రజల అత్మ ప్రతిక,అస్తిత్వంనిలిపే లక్ష్యంతో కెసిఆర్ నాయకత్వంలో 14 ఏళ్లుగా సాగిన పోరు ఫలితమే స్వరాష్ట్ర తెలంగాణ అవిర్భావం అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్రెడ్డి, రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, జొన్నలగడ్డ రంగారెడ్డి, మాజీమున్సిపల్ వైస్చైర్మన్ మగ్దూంపాషా, షాహనాజ్బేగం, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్,ఎండి మాజీద్, ఎండి షోయబ్, మాజీ కౌన్సిలర్ కుర్రా చైతన్య, కోదాటి రమ, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్,గంగుల బిక్షంయాదవ్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:

ఆత్మకూరు(ఎం), జూన్ 02 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రొపెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. సోమవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ వి లావణ్య, ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కృష్ణయ్య అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీసు చందర్ గౌడ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, సూపరింటెంట్ లోకేశ్వర్ రెడ్డి, ఆర్ఐ మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

నాగారం జూన్ 02 ప్రభాత వార్త తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య పంచాయతీరాజ్ కార్యాలయం లో డి ఈ ఈ బాబురావు పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ఐలయ్య వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో కృష్ణ కాంత్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఈ మహేంద్ర కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హర్షవర్ధన్ పశు వైద్యశాలలో డాక్టర్ రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## మూడు నెలల బియ్యానికి లైను

*తిరుమలగిరి జూన్ 2 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఇస్తున్నందున ఉదయం నుండే ప్రజలు రేషన్ బియ్యం సరపర కేంద్రానికి వచ్చి బస్తాలను వరుసలో పెట్టి బియ్యాన్ని తీసుకుంటున్నారు. కొంతమంది రైతులు పని ఒత్తిడితో రాలేకపోతున్నామని ఈ బియ్యము ఒకేసారి ఈయడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని నిర్వాహకులు తెలుపుతున్నారు ప్రజలు మాత్రం ఒకేసారి ఇయ్యడం మంచిదే కానీ ఇలా గంటల తరబడి నిరీక్షణగా వేటు చేయవలసి వస్తుందని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏ నెల బియ్యం ఆనెల ఇస్తే బాగుందని ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలి.

*తిరుమలగిరి జూన్ 2 ప్రభాతవార్త.*



ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని లక్ష ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు సోమవారం నాడు మార్కెట్ ఆవరణలో మండల ప్రజలకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తనాలను ఎమ్మెల్యే రైతులకు అందజేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన మూల విత్తనం సరపర చేయాలని ఉద్దేశంతో సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తనాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి విడుదలైనటువంటి మూల విత్తనం కేఎన్ఎం 1638(10 ్ణ బ్యాగ్,) వరి సన్నాల విత్తనములు, మరియు పెసలీబిబిర385(3 ్ణ) విత్తనములు ప్రతి రెవిన్యూ గ్రామానికి ముగ్గురు రైతులు చొప్పున ఈ మూల విత్తనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము లో మార్కెట్ చెర్మన్ చామంతి నరేష్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ ,వ్యవసాయ సహాయ సంచాలకులు తుంగతుర్తి బాలకిషన్ ,మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు ,వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట్ రెడ్డి,అవినాష్,రాజేంద్ర నగర్ శాస్రవేత్త శైలజ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు

*అడ్డగూడూరు, జూన్ 02 ప్రభాత వార్త:*

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు అందాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పట్టా పత్రాల పంపిణీలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ఈనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోనే ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముందు వరుసలో కొట్లాడిన తనకు రాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత ఎమ్మెల్యేగా రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేయడం గర్వంగా ఉందన్నారు. ప్రజా పాలనలోనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏదునూతల విమల, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, నాయకులు ఇటికాల చిరంజీవి, విద్యాసాగర్, కేసారపు శ్రీనివాసరెడ్డి, గుండిగ జోసెఫ్, బాలెంల సైదులు, ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరిరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

*అడ్డగూడూరు, జూన్ 02 ప్రభాతవార్త*

: రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలో గల రైతు వేదికలో రైతులకు నాణ్యమైవిత్తన కిట్టును పంపిణీ చేయనున్నట్లు ఏవో పాండురంగాచారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అడ్డగూడూరు, చౌళ్ళరామారం, గట్టసింగారం క్లస్టర్లలోని 11 గ్రామాల్లోని 33 మంది రైతులకు విత్తన కిట్లు అందించనున్నారు. 22 రైతులకు మందికి 10 కేజీల కేఎన్ఎం1638 సన్న వరి విత్తన కిట్టు, 11 మంది రైతులకు 3 కిలోల ఎంజిజి385 పెసర రకం విత్తన కిట్టును పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. అనిల్ కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట పైన శివాలయంలో ప్రత్యేక పూజలు.

*.. భువనగిరి, జూన్ 2 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రం కొండపైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతః కాలంలో శ్రీ స్వామివారికి అభిషేక పూజలు, రుద్రాభిషేకం, రుద్ర హవనం, కల్యాణోత్సవం, సాయంకాలం సేవలు, ప్రదోషకాలంలో అభిషేక పూజలు జరగగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వయంభు అయిన రామలింగేశ్వర స్వామి వారి దర్శనం వల్ల కలిగే ఫలితాలను ఆలయ అర్చకులు వివరించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసే మొక్కలు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరస్నిహ స్వామి వారి దేవస్థానం కు సోమవారం వచ్చిన ఆదాయం వివరాలు అధికారులు వివరించారు.మొత్తం శ్రీ స్వామివారి హుండీకి 43,72,183 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.శ్రీ స్వామి వారికి 2200మంది భక్తులు తలనీలాలు సమర్పించారని, కళ్యాణ కట్ట ద్వారా 1,10,000 రూ. లు. ప్రధాన బుకింగ్ నుండి 1,79,700 రూ. లు. కైంకర్యముల ద్వారా 2801 రూపాయలు, సుప్రభాతం ద్వారా 12,600 రూపాయలు, బ్రేక్ దర్శనం ద్వారా 1,77,600 రూపాయలు, వ్రత పూజల వల్ల 1,75,200 రూపాయలు, వాహన పూజల నుండి 16,600 రూపాయలు, వి. ఐ. పి. దర్శనాల వల్ల 5,55,000 రూ. లు. ,ప్రచారశాఖ ద్వారా 30,350 రూ. లు. పాతగుట్ట నుండి రూ. 37,920 కొండపైకి వాహనాల ప్రవేశ0 ద్వారా రూ.4,65,500, యాదఋషి నిలయం 1,35,688 రూ. లు, సువర్ణ పుష్పార్చన ద్వారా 60,516 రూ. లు. శివాలయం ద్వారా రూ.14,300, శాశ్వత పూజల వల్ల 25,000 రూ. లు.పుష్కరిణ ద్వారా 900 రూ. లు. ప్రసాదవిక్రయం ద్వారా 15,00,130 రూ. లు. లాకర్స్ ద్వారా 400 రూ. లు, అన్నదానం ద్వారా రూ. 37,898, లీజెస్ నుండి 8,34,080, రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## గ్రామీణ నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం

*భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి*



భువనగిరి, జూన్ 2 ప్రభాతవార్త : గ్రామీణ నిరుపేదలకు కళ్యాణ లక్షి ్మ పథకం గొప్ప వరం లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .సోమవారం ఆయన భువనగిరి పట్టణం రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో 264 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ ్మ ,శాదీముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.2కోట్ల 64 లక్షల 30వేల రూపాయల విలువ చేసే చెక్కులను ఒకేరోజు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు . అలాగే 20లక్షల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తదితరులు